తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 297 | గురువారం | 27 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in



# సభ నడిపే పద్ధతి ఇది కాదు.. !

**న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :**

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. సభలో ఏం జరుగుతుంతో తనకు అర్థం కావడంలేదని, ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని ఆరోపించారు. బుధవారం సరైన కారణం లేకుండా స్పీకర్ సభను వాయిదా వేశారని విమర్శించారు. తాను మాట్లాడేందుకు ఎప్పుడు లేచి నిలబడ్డా స్పీకర్ మాట్లాడనివ్వడం లేదని రాహుల్ గాంధీ ఆరోపించారు. కనీసం మాట్లాడనివ్వకపోతే తమ వాయిస్‌ను ఎలా వినిపించాలని ఆయన ప్రశ్నించారు. తనను ఒక్క ముక్క కూడా మాట్లాడనివ్వలేదని ఆరోపించారు. గడిచిన ఏడు ఎనిమిది రోజులుగా స్పీకర్ తన విషయంలో ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇది ప్రభుత్వ కొత్త వ్యూహమని, సభలో ప్రతిపక్షాలకు చోటులేదని విమర్శించారు. ఇటీవల లోక్‌సభలో ప్రధాని మోదీ కుంభమేళాపై ప్రసంగం చేసినప్పుడు కూడా తాను మాట్లాడేందుకు ప్రయత్నించానని, అప్పుడు కూడా స్పీకర్ తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్‌గాంధీ ఆరోపించారు. స్పీకర్ ఉద్దేశం ఏమిటో తనకు అర్థం కావడం లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రూల్ 349కు అనుగుణంగా నడుచుకుంటారని భావిస్తున్నామంటూ స్పీకర్ సభను వాయిదా వేయడాన్ని రాహుల్‌గాంధీ తప్పుపట్టారు. రూల్ 349కు విరుద్ధంగా తాను ఏం చేశానని ప్రశ్నించారు.ప్రధాని మోదీ కుంభమేళాపై ప్రసంగిస్తుండగా తొక్కిసలాటలో మరణించిన వారి గురించి ప్రస్తావించాలంటూ ప్రతిపక్ష ఎంపీలు నిరసన వ్యక్తం చేశారని, కానీ ప్రధాని తొక్కిసలాట మృతులకు కనీసం సంతాపం కూడా తెలియజేయలేదని రాహుల్‌గాంధీ విమర్శించారు. పైగా స్పీకర్ రూల్ 372ని విధించారని, ఈ రూల్ ప్రకారం ప్రధానిగానీ, మంత్రిగానీ మాట్లాడుతున్నప్పుడు ఇతర సభ్యులు ఎలాంటి ప్రశ్నలు వేయకూడదని రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడే అవకాశం ఉంటుందని, కానీ వీళ్లు మాత్రం తనను మాట్లాడనివ్వడంలేదని ఆరోపించారు.



# బెట్టింగ్ యాప్స్‌పై..
# సీఎం సీరియస్..!

**ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన**



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

ఆన్‌లైన్ బెట్టింగ్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గేమింగ్, రమ్మీ కేసులు, చర్యలకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ప్రకటన చేశారు. బెట్టింగ్ యాప్‌లు, ఆన్లైన్ బెట్టింగ్‌లపై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అందుకోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం వేయాలని నిర్ణయించామని.. కఠినమైన శిక్షల కోసం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. బెట్టింగ్ నేర స్తుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు. నేరస్థులను కఠినంగా శిక్షించడానికి ప్రతిపక్షాలు సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందని తెలుస్తోందన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, రమ్మీకి ప్రచారం కల్పించిన వారిని విచారించామని.. ప్రచారం చేసిన వారిని ప్రశ్నించడంతోనే సమస్య పరిష్కారం కాదన్నారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఏర్పాటుతో అడ్డుకట్ట వేయాలని నిర్ణయిం చామన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ నేరాల్లో ఏ రకంగా భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కుంటుబాలపై దుష్ప్రబావం పడుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేరాలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ క్రమంలో ప్రజలు కుడా అప్రమత్తంగా ఉండాలని ఈ తరహా బెట్టింగ్ యాప్‌లతో మోసపోకుండా జాగ్రత్తపడాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రభుత్వ చర్యలకు ప్రజలు పూర్తి సహకారం అందిచాల్సిన అవసరమని సీఎం అన్నారు.



# భద్రాచలం ఘటనపై మంత్రి దిగ్భ్రాంతి

**- చేపడుతున్న సహాయ చర్యలపై మంత్రి తుమ్మల ఆరా**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం పట్టణములో నిర్మాణంలో ఉన్న భవనం కూలి ఆరుగురు మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాదులో ఉన్న మంత్రి తుమ్మల భద్రాచలంలో జరిగిన ఘటనపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిధిలాలు కింద చిక్కుకున్న కార్మికులను వెంటనే ఆసుపత్రికి చేర్పించి మెరుగైన వైద్య సహాయం అందించాలని మంత్రి తుమ్మల అధికారులు ఆదేశించారు.దక్షిణ అయోధ్యగా పేరు కావున భద్రాచలంలో ఇలాంటి ఘటనలు జరగటం దురదృష్టకరమని చనిపోయిన కుటుంబాలకు మంత్రి తన తీవ్ర ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరిస్థితి పూర్తిగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల అధికారులును ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

## అప్సర హత్య కేసులో..
# పూజారికి జీవిత ఖైదు

**రంగారెడ్డి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**



హైదరాబాద్ సరూర్‌నగర్‌లో యువతి అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఈ కేసులో నిందితుడు సాయి కృష్ణకు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. సాక్షాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్లు అదనపు జైలు శిక్ష విధించింది. అప్సరను నాలుగేళ్ల పాటు ప్రేమ కలాపాలు జరిపాడు సాయి కృష్ణ. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. అయితే పెళ్లి చేసుకోవాలని అప్సర ఒత్తిడి తీసుకురావడంతో ఆమెను అత్యంత దారుణంగా హత్య చేశాడు. శంషాబాద్‌లో అప్సరను చంపి కారులో తీసుకువచ్చి మ్యాన్‌హోల్‌లో పడేశాడు. సరూర్‌నగర్‌లో అప్సరను హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. శంషాబాద్ నుంచి అప్సరను కారులో తీసుకెళ్లిన సాయి కృష్ణ అక్కడ ఆమెను చంపేసి తిరిగి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మ్యాన్‌హోల్‌లో పడేశాడు. ఈ కేసులో సుదీర్ఘంగా విచారణ జరిగింది. అలాగే పోలీసులు కూడా త్వరగానే చార్జ్‌షీట్‌ను కూడా ఫైల్ చేశారు. నాలుగేళ్లపాటు అప్సరతో ప్రేమాయణం సాగించిన నిందితుడు పెళ్లి ఊసెత్త డంతో ఆమెను ఒక పథకం ప్రకారామే హత్య చేశాడు సాయికృష్ణ. నిందితుడు సాయికి సంబంధించి సుదీర్ఘ వాదనల తర్వాత రంగారెడ్డి కోర్టు పూజారికి జీవిత ఖైదు విధించింది. అలాగే సాక్షాలను తారుమారు చేశారంటూ మరో ఏడేళ్లపాటు సాయికృష్ణకు శిక్షను విధించింది కోర్టు ఈ కేసులో రెండు వేర్వేరు అంశాలపై విచారణ సాగింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం ఎట్టకేలకు నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. రంగారెడ్డి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టులో సవాల్ చేసే వెసులుబాటు ఉంటుంది. కానీ ప్రస్తుతం సాయి హైకోర్టును ఆశ్రయిస్తారా లేదా అనేది చూడాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. రంగారెడ్డి కోర్టు ఇటీవల కాలంలో సంచలనమైన కేసుల్లో జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిస్తోంది. ఈ కేసుతో కలిపి మొత్తం మూడు కేసుల్లో నిందితులకు కోర్టు జీవిత ఖైదును విధించింది. టెక్నికల్ ఎవిడెన్స్‌తో పాటు సాక్షుల స్టేట్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని అప్సర హత్య కేసులో సాయికృష్ణకు శిక్షను ఖరారు చేసింది.



## భద్రాచలంలో
# ‘ట్రైబల్ మ్యూజియం’

**- పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా**

**సత్తుపల్లి,ఆర్‌సి, తెలంగాణ ముచ్చట్లు:**

హైదరాబాద్‌లో ఉమ్మడి ఖమ్మంజిల్లా, భద్రాచలంలో "ట్రైబల్ మ్యూజియం" అనే పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ చేతుల మీదు గా ఆవిష్కరణ చేశారు. పోస్టర్ ఆవిష్కరణ వేడుకలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,భద్రాచలం ఐటిడిఏ పి.ఓ,ఉమ్మడి ఖమ్మంజిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టును అవమానించేలా..
# సీఎం రేవంత్ వ్యాఖ్యలు..

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**



సుప్రీంకోర్టును అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టులో విచారణ నడుస్తున్న సమయంలో, రేవంత్ రెడ్డి ఉపఎన్నికలు రావు అని చెప్పడం కరెక్ట్ కాదు అది న్యాయస్థానానికి అవమానం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ఉప ఎన్నికలు రావు.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భయపడకండి అని సీఎం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందిస్తూ.. పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ హౌజ్‌కు ఇమ్యూనిటీ ఉంది.. ఈ హౌజ్‌లో కోర్టుల గురించి కూడా ఏదైనా మాట్లాడొచ్చు అని ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ పది మంది ఎమ్మెల్యేలు డిస్‌క్వాలిఫై కారు. అది గతంలో కాలేదు. ఇప్పుడు కూడా కాదు అని సీఎం అంటే.. నేను వెంటనే సుప్రీంకోర్టులో ఉన్న మ్యాటర్‌ని మీరు ఎట్ల మాట్లాడుతారని ప్రశ్నిస్తే.. మాకు ఇమ్యూనిటీ ఉంది.. ఈ సభలో ఏదైనా మాట్లాడొచ్చు అని అన్నారు. అయితే ఈ సందర్భంగా చెబుతున్నాం.. జడ్జి గారి రిమూవల్ గురించి తప్ప సుప్రీంకోర్టు, హైకోర్టులో పెండింగ్ లో ఉన్నటువంటి విషయాన్ని సభలో మాట్లాడకూడదనే విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును అవమానించేలా మాట్లాడారని హరీశ్ రావు ధ్వజమెత్తారు.ఇక సభలో మాటా ్లడేందుకు అవకాశం ఇవ్వలేదంటూ.. స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాం గ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలి

- రైతులకు మార్కుఫైడ్ కేంద్రాలను ప్రారంభించాలి.
- తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమంలో
- సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు






**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే నెరవేర్చాలని సిపిఎం డివిజన కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అనేక నెరవేర్చలేని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారెంటీల లో ఒక్కటి కూడా అమలు చేయకపోగా గత ప్రభుత్వం ఖజానా మొత్తం ఖాళీ చేసి పోయిందని సంపద సృష్టించి ప్రజలకు పెంచాలి అంటే నిధులు సరిపోవటం లేదని కేసీఆర్ చేసిన అప్పులే తీర్చడానికి వచ్చిన నిధులు సరిపోతున్నాయని కలబోలు కబుర్లు చెబుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ నేటి వరకు కూడా పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు అధికారంలోకి రాగానే వెంటనే రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తానని తప్పుడు వాగ్దానాలు చేశారన్నారు అంతే కాకుండా ఐదు ఎకరాల లోపల రైతు భరోసా ఎకరానికి 10,000 వేస్తామన్నారు నేటి వరకు కూడా అది మొదలుపెట్టలేకపోవడం, మహిళలకు 2500, నిరుద్యోగుల భృతి, ఉపాదా మీ కూలీలకు 12500 ఏడాదికి. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అనేక అబద్ధాలు చెప్పి అధికారం దక్కించుకున్న తర్వాత ఈ హామీలు నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేకుంటే మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేయాల్సి వస్తుందని ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. చింతకాని తాసిల్దార్‌కు వినపత్రం అందించి 12 రకాల డిమాండ్లను తాసిల్దార్ అందించారు ఇందులో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరగా తాసిల్దార్ అనంతరాజు జాయింట్ కలెక్టర్కుతో సెలవానిలో మాట్లాడగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతి ఇచ్చినట్లు తాసిల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం మాజీ రాష్ట్ర నాయకులు మునికుంట్ల సుబ్బారావు, వందనం మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు రాఘవరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు, మండల కమిటీ సభ్యులు మద్దిని బసవయ్య మడిపల్లి కిరణ్ బాబు నాన్నక కృష్ణమూర్తి గడ్డం రమణ లింగం కోటేశ్వరరావ మాదిని రవి నక్కన బోయిన శాంతారావు పాల్గొన్నారు



## యువత చదువుతో పాటు స్వయం ఉపాధిపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలి

- మదిగట్లలో డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్‌ల దుకాణం ప్రారంభోత్సవం
- వనపర్తి మాదిగ జాగృతి సంఘం కో కన్వీనర్ భీముడు

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెద్దమందడి మండలం మాదిగట్ల గ్రామానికి చెందిన నత్తి సుధాకర్ గ్రామంలో నూతనంగా డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ ల దుకాణాన్ని ఏర్పాటు చేశారు. వనపర్తి మాదిగ జాగృతి సంఘం కో కన్వీనర్ భీముడు బుధవారం డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ దుకాణాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం భీముడు మాట్లాడుతూ... యువత చదువుతోపాటు స్వయం ఉపాధి పై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మద్దిగట్ల గ్రామానికి చెందిన నత్తి సుధాకర్ ప్రారంభించిన స్వధర్మ డెడ్ బాడీ ఫ్రీజర్ బాక్స్ వ్యాపారంలో రాణించాలని నత్తి సుధాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ మహారాజ్, నాగన్న యాదవ్, నత్తి కొండన్న, లక్ష్మమ్మ, భార్గవి, రాజు, నత్తి రాములు, ఈశ్వర్, నాగరాజు, బాలస్వామి, రవి, నాగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయుతనిచ్చిన రెడ్ క్రాస్ సంస్థ



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం నక్క అంజన్నమ్మ గుడిసె విద్యుత్ సర్క్యూట్ వల్ల దగ్గమై ,2 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది,విషయం తెలుసుకున్న వనపర్తి రెడ్ క్రాస్ సంస్థ ,బుధవారం హైదరాబాద్ రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మెన్ మరియు డి. యం ,హెచ్ ఓ ఆలే శ్రీనివాసులు నుండి నూతన గుడిసె నిర్మాణానికి బాదితులకు 2తర్పలిన్ కవర్లు,వంట సామగ్రి, దుప్పట్లు, టవల్స్, మొదలైనవి,అందించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ జిల్లా సభ్యుడు శ్రీ అహ్మద్, సిహెచ్ఓ భాస్కర్, సూపర్ వైజర్ మహేష్, ఓం ప్రకాష్, ఆరోగ్య కార్యకర్తలు లక్మన్ భారతి.గ్రామస్తులు గౌని బలరెడ్డీ,సుదర్శన్ రెడ్డి,నక్క కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- 20 మందికి రూ. 5.25 లక్షల మేరకు లబ్ది

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్‌లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వైరా, మధిర నియోజకవర్గాలకు చెందిన 20 మందికి చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నాయకులు అందజేశారు. రూ. 5.25 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో..టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కన్నెబోయిన సీతారామయ్య, ఖమ్మం పాటి రమేష్, కృష్ణారెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఉత్తేజ్ నాయక్, తాళ్లూరి రాము, తిరుమలి రెడ్డి, చింతమల్ల గురుమూర్తి, ఎయిర్టెల్ నరసింహారావు, జింగిపల్లి ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్





- ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు!

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
కల్లూరు మేజర్ గ్రామం,జమ్మా మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు, సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదుపూట్లు నమాజ్ చేస్తూ ఆ అల్లాను స్మరించుకుంటూ ఉంటారని తెలిపారు. అలాగే ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్



కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందరరావు,కల్లూరు మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు, ముస్లిం పెద్దలు,ముస్లిం సోదరులు సోదరీ మణులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి





**సత్తుపల్లి, ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మంజిల్లా,సత్తుపల్లి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (జేవిఆర్) విద్యార్థులకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు బుదవారం ఐదు క్వింటాల సన్న బియ్యాన్ని అందించి దాతృత్వం చాటుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి మధ్యాహ్న భోజన కమిటి సభ్యులకు అందజేశారు. మట్టా దంపతులకు కళాశాల ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా రైతులకు డ్రోన్లు...

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
వసాయ రంగంలోనూ యంత్రాల వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడంతో కూలీల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో.. విత్తు నాటే సమయం నుంచి పంట ఇంటికొచ్చే సమయం వరకు పలు సందర్భాల్లో వివిధ రకాల యంత్రాలను రైతులు వినియోగిస్తున్నారు. దీంతో రైతులకు అవసరమైన యంత్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై అందిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో నిలిచి పోయిన వ్యవసాయ యాంత్రీకరణ పథకంను రేవంత్ సర్కార్ మళ్లీ అమలు చేసేందుకు నిర్ణయించింది. అయితే, ఈసారి మహి ళలకే వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందంది.తెలంగాణ ప్రభుత్వం మహిళా రైతులకు శుభవార్త చెప్పింది. వ్యవసాయ యాంత్రీకరణలో తొలిసారిగా మహిళా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. 2018లో అప్పటి ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు యాంత్రీకరణ పనిముట్లను అంద జేసే కార్యక్రమాన్ని నిలిపివేసింది. గతంలో ఎస్సీ, ఎస్టీలకు 90శా తం, ఇతరులకు 50శాతం సబ్సిడీ ఉండేది. ప్రస్తుతం అందరికీ 50శాతం సబ్సిడీతో ఈ యాంత్రీకరణ పరికరాలను అందజేసేం దుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.వ్యవసాయ యాంత్రీకరణలో తొలిసారిగా మహిళా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 10,812 యూనిట్లు అందజేసేందుకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు మార్గదర్శకాలతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ. 24.90 కోట్ల సబ్సిడీని రైతులకు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## శెట్టి భాస్కర్‌కి గీటు రాయి పుస్తకం అందచేసిన ఎంపిజే



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
రంజాన్ మాసమును పురస్కరించుకొని, ట్రైనిటాట్స్ హైస్కూల్ అధినేత శెట్టి భాస్కర్ బుధవారం ఎంపిజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసీమ్‌ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎంపిజే జిల్లా అధ్యక్షులు ఖాసిమ్ వారికి గీటురాయి పుస్తకమును అందించారు.

## కార్యకర్తలను వేధిస్తే సహించేది లేదు



-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర

**స్టేషన్ ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు :**
కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను వేధించే ప్రయత్నాలు ఏవైనా జరిగితే సహించేది లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌గంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర స్పష్టం చేశారు.రఘునాథపల్లి మండల కేంద్రంలో అన్ని మండలాలకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మూడుసార్లు కాంగ్రెస్ జెండా మోసిన కట్టుబట్టిన కార్యకర్తలు ఇప్పుడు అనేక అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డప్పటి నుండి పార్టీ మారిన కొందరు గ్రామాల్లో నిబద్ధత గల కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇది సహించదగిన అంశం కాదన్నారు.కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని, వారి వెంటే పార్టీ మొత్తం నిలబెడుతుందని ఆమె భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులపై ఏవైనా దురుద్దేశపూరిత చర్యలు జరిగితే కఠినంగా ఎదుర్కొంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని విడిచిపోయిన నేతల వల్ల కార్యకర్తలు అసంతృప్తిగా ఉన్నారని, వారి సంక్షేమాన్ని విస్మరించిన వారు ప్రజల్లో నిలదొక్కుకోలేరని విమర్శించారు.పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేసి కాంగ్రెస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయాలనే ప్రయత్నాలు జరిగితే, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేలా చూసామని స్పష్టంగా హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేసి కార్యకర్తలను వేధించే ఏ నాయకుడైనా భవిష్యత్తులో అదే పరిస్థితిని ఎదుర్కొవాల్సి వస్తుందని సింగపురం ఇందిర హెచ్చరించారు.

# ఆడపిల్ల పుట్టడం అదృష్టం

- ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ఇచ్చి శుభాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు
- అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన పెంచేలా కృషి
- మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆడపిల్ల పుట్టడం అదృష్టమని ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు. రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి- భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్ ఫ్రూట్స్ సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య వ్యాపార ఆస్తి అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం బానోతు కృష్ణవేణి అత్త బాణోత్ ఇందిరా మాట్లాడుతూ ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని జిల్లా కలెక్టర్ మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే రామ్ గోపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ డిహెచ్ఈడబ్ల్యూ సద్రీన్ తహసిల్దార్ గ్రామస్తులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైరల్ అవుతున్న కోమటిరెడ్డి కామెంట్స్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనను మించిన నేత లేరన్న భావనలో ఉన్నట్లుంది. మంత్రి వర్గ విస్తరణపై కోమటిరెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కాంగ్రెస్‌లో కాక రేపుతున్నాయి. తనకు మంత్రి పదవి వస్తుందని అనుకుంటున్నానని అనడం వరకూ ఓకే కానీ, సామర్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని కోరడంలో ఆంతర్యమేంటని కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రశ్నించారు. భువనగిరి పార్లమెంటు నియోజవర్గంలో జరిగిన ఎన్నికలు జరిగితే తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించానని తలిపారు. అదే సమయంలో ప్రజల పక్షాన తాను నిలబడతానని అన్న కోమటిరెడ్డి తనకు హోంశాఖ అంటే ఇష్టమంటూ మనసులో మాటను బయట పెట్టారు. అయితే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంటుంది. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ నాయకత్వంపై అలిగి బీజేపీలోకి వెళ్లిన కోమటిరెడ్డి తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేసి ఎందుకు ఓటమి పాలయ్యారంటూ ప్రశ్నిస్తున్నారు. అంత కెపాసిటీ ఉంటే నాడు ఉప ఎన్నికల్లోనూ గెలిచేవారివిగా అంటూ కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. తనకు తాను తోపు అని ఊహించుకుంటే సరిపోదని, ప్రజలు ఆదరిస్తేనే ఎవరైనా ఎమ్మెల్యే అవుతారని తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వం పై అలిగి బీజేపీ లోకి వెళ్లిన కోమటరెడ్డి రాజగోపాల్ రెడ్డి తర్వాత ఎందుకు మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చారని నిలదీస్తున్నారు. డబ్బు ఉంటేనే సరిపోతుందా? అని ఫైర్ అవుతున్నారు.. మీ సోదరుడు లాగా పార్టీని నమ్ముకుని ఉండ కుండా ఎందుకు పార్టీని మార్చాల్సి వచ్చిందో చెప్పాలన్నారు. కోమటిరెడ్డి కుటుంబానికి రెండు మంత్రిపదవులు ఇవ్వడమేంటని కూడా కాంగ్రెస్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. పార్టీలు తమ ప్ర యోజనాల కోసం మారేవారికి మంత్రి పదవులు ఇవ్వకూడదని కొందరు ఇప్పటికే పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు పంపినట్లు తెలిసింది. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని, దశాబ్దాలుగా కాంగ్రెస్ జెండా మోస్తూ ఆ పార్టీ నీడలోనే కష్టాలు పాలయిన నేతలకు మాత్రమే మంత్రి పదవి ఇస్తే బాగుంటుందని, అంతే తప్ప ఎన్నికలకు ముందు పార్టీలోకి వచ్చారంటూ మంత్రి పదవులు అప్పజెపితే ఫిరాయింపులకు అధినాయకత్వమే ప్రోత్సహిం చినట్లవుతుందని కూడా వ్యాఖ్యానిస్తున్నారు. గడ్డం వివేక్‌కు కూడా ఇదే విధానం వర్తిస్తుందని, కాంగ్రెస్ ను నమ్ముకున్న వారికే మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో డిమాండ్ ఊపందుకుంది. మంత్రి వర్గ విస్తరణ వేళ ఇది పార్టీ హైకమాండ్‌కు తలనొప్పిగా మారి...?

# అధికారుల అత్యుత్సాహం..?

**అదిలాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో మున్సిపల్ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని వంద ఫీట్ల రోడ్డులో నివాసముంటున్న ఓ దళిత కుటుంబంపై మున్సిపల్ అధికారులు, సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శిం చారు. ఇంటి పన్ను కట్టలేదని కుటుంబాన్ని బయటకు రమ్మని, మహిళ అని కూడా చూడకుండా వారి కోడలు పిల్లలను లోపల ఉండగానే దౌర్జన్యంగా గేటుకు తాళం వేసినట్లు బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులు గడువు ఇవ్వాలని కోరిన మాట వినలేదని చెప్పారు. అనారోగ్యంతో బాధపడు తున్నామని చెప్పినా పట్టించుకోకుండా నానా హంగామా చేసి పరువు తీశారని వాపోయారు. దళితులమనే చిన్న చూపుతోనే మున్సిపల్ అధికార యంత్రాంగం హేళన చేసి పరువు తీశారని, మున్సిపల్ నిబంధనలు ఉల్లంఘించి తమను మనస్తాపానికి గురిచేసిన వారిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. ట్యాక్స్ కట్టలేదని చెప్పడానికి ఇద్దరు, ముగ్గురు వచ్చినా సరిపోతుంది కదా చాలా మంది ఎందు కు వచ్చారని అడగటంతో ఇంటి వద్ద గొడవ జరిగింది. ఇష్టం వచ్చినట్లు మాట్లాడకూడదని, నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలని బాధిత కుటుంబం కోరింది. పైసలు కట్టక పోతే రౌడీయిజం చేయడానికి వచ్చారా అని స్థానికులు మంచిర్యాల మున్సిపల్ అధికారులు, సిబ్బందిని నిలదీశారు. బకాయి ఉంటే ప్రశ్నించండి, నోటీసులు ఇచ్చి వెళ్లిపోవాలి కానీ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేయడం ఏంటని నిలదీశారు. ప్రజల్ని కొట్టి, వారి మీద దాడిచేసి డబ్బులు వసూలు చేయడానికి రావడం ఏంటని ప్రశ్నించా రు. మీరు అధికారుల్లాగ ప్రవర్తించండి, రౌడీలు, గూం డాల మాదిరగా అంత మంది రావడం ఏంటి, వచ్చి సామాన్యులపై రౌడీయిజం సరికాదని స్థానికులు అన్నారు. పర్మిషన్ ఉంటే మాత్రం ఐడీ కార్డులు వేసుకుని చాలా మంది ఒక్క ఇంటి మీదకు వచ్చి గుండాయిజం చేసి, వారి ఇంటి గేటుకు తాళం వేయడం సరికాదంటూ అధికారుల తో స్థానికులు వాగ్వాదానికి దిగారు. బిల్లులు చెల్లించకపో యినా, ట్యాక్స్ కట్టకపోయినా ప్రజలకు దాని వల్ల ఏం నష్టం జరుగుతంది, ఏ ప్రయోజనాలు కోల్పోతారో చెప్పాలి కానీ దౌర్జన్యం సరికాదని అధికారులకు హితవు పలికారు. మంచిర్యాలలో జరిగిన ఘటన జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది'మేం దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్లం. మున్సిపల్ అధికారులు 15 నుంచి 20 మంది వరకు మా ఇంటి మీదకు వచ్చారు. మున్సిపల్ టాక్స్ కట్టలేదు. మీ టైం అయిపోయింది అన్నారు. మాకు ఒక్క రోజు టైం ఇవ్వండి సార్ అని అడిగాం. కోడలు, పిల్లలు లోపలు ఉన్నారు. అనారోగ్యం వల్ల పైసలు కట్టలేక పోతు న్నాం. కొంచెం టైం ఇస్తే బకాయి పైసలు కట్టే?స్తం సార్ అంటే వినలేదు. బతిమిలాడినా వినకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది మా గేటుకు తాళం వేశారు. పక్కింటి వాళ్లు మా బాధలేక సాయం చేయడానికి వచ్చా రు. దళితులం అయినందుకే మా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకో వాలని' గుర్రంస్వామి కోరారు.

# బొలివియాలోనూ... నిత్యానందుడి ఆరాచకాలు?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
కైలాస దేశాన్ని సృష్టించడం ద్వారా ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపరిచిన స్వయం ప్రకటిత సన్యాసి నిత్యానంద మరోసారి వార్తల్లో నిలిచారు. నిత్యానంద ఇప్పుడు కైలా స సరిహద్దులను విస్తరించాలనుకుంటున్నాడని చెబుతు న్నారు. ఇందుకోసం దక్షిణ అమెరికాలోని బొలీవియాపై దాడి చేశారు. నిత్యానంద తన శిష్యులతో కలిసి అక్కడ 4.8 లక్షల హెక్టార్ల భూమిని ఆక్రమించారు. ఈ సమా చారం అందిన వెంటనే, భారతదేశం నుండి బొలీవియా వరకు ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగాయి. నిత్యానంద తోపాటు అతని శిష్యులు మొదట బొలీవియాలోని గిరిజ నుల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేశారు. భూమిని కొనుగోలు చేసిన తర్వాత, నిత్యానంద దానిని కైలాస విస్తరణగా ప్రకటించడానికి ప్రయత్నించాడు. కానీ అంతకు ముందే భూమి కొనుగోలు వార్త మీడియాకు లీక్ అయింది. నిత్యానంద, ఆయన శిష్యులు కలిసి బొలీవియాలోని 4 లక్షల 80 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ పేర్లపైకి మార్చుకున్నారని ఆరోపించారు. ఈ భూమిని 1000 సంవత్సరాలకు లీజుకు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించుకున్నారు. భూమికి లీజు మొత్తం సంవత్సరానికి రూ. 8.96 లక్షలు, నెలవారీ మొత్తం రూ. 74,667, రోజువారీ మొత్తం రూ. 2,4 55గా ప్రతిపాదించారు. ఈ మేరకు బొలీవియా విదేశా ంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ, బొలీవియా "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కౌలాస" అని పిలువబడే దేశంతో దౌత్య సంబంధాలను కొనసాగించడం లేదని, ఎందుకంటే అంతర్జాతీయ సమాజంలో మరే ఇతర దేశం కూడా వారిని ఒక దేశంగా గుర్తించలేదని పేర్కొంది.


# మృతుల కుటుంబాలను.. పరామర్శించిన సింగపురం ఇందిర

**రఘునాథపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సీనియర్ నేతల కుటుంబాలను కాంగ్రెస్ ఎప్పుడూ ఆదుకుంటుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌గంపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర అన్నారు. జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ రెడ్డి తండ్రి లింగాల నరసింహారెడ్డి, కాంగ్రెస్ నేత జోగారెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఇబ్రహింపురానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నరసింహారెడ్డి, జోగారెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తూ, కాంగ్రెస్ పార్టీకి అందించిన వారి సేవలను గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతేగాక, రఘునాథపల్లి మండలానికి చెందిన కంచనపెల్లి పిఎసిఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాజిగొ ల్లూరి ఐలయ్య మరణించడంతో, వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎలాంటి అవసరమైనా కాంగ్రెస్ పార్టీ వెన్నుతట్టిపోతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# 'స్టేషన్' కాంగ్రెస్‌కు అసలైన నాయకత్వం సింగపురం ఇందిరాదే





**-స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు**

**రఘునాథపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
కాంగ్రెస్ పార్టీలో అసలైన కార్యకర్తలు, పార్టీ బలోపేతం కోసం నిబద్ధతతో పనిచేసిన వారు సింగపురం ఇందిరాకు మద్దతుగా నిలుస్తున్నామని స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపిటిసి, ఎంపిటిసిల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు సింగపురం దయాకర్, కాంగ్రెస్ నాయకులు,తిరుమలనాథ ఆలయ మాజీ వైస్ చైర్మన్ రేండ్ల సమ్మయ్య తెలిపారు. బుధవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఇందిరాను కలిసి వారు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. చాలా రోజుల తరువాత స్టేషన్ ఘనపూర్ నియోజ కవర్గంలో అడుగుపెట్టిన నియోజక వర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిరాకు ఘనస్వాగతం లభించింది. సుమారు 500 మంది అసలైన, కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తల బాగోగులు అడిగి తెలుసుకున్న ఇందిరా, "మీకు నేనున్నాను" అంటూ వారికీ భరోసానిచ్చింది. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఆమె స్పష్టం చేశారు. పార్టీని మొదటి నుంచి బలపరిచిన కార్యకర్తలను పక్కన పెట్టి, కొత్తగా వచ్చిన వారిని ప్రోత్సహించడం న్యాయసంగతం కాదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను నమ్ముకుని, నిస్వార్థంగా పనిచేస్తున్న నేత సింగపురం ఇందిరానేనని, నిజమైన కాంగ్రెస్ శ్రేణులు ఎప్పుడూ ఆమె వెంటే ఉంటాయని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల కృషిని గౌరవించాల్సిన అవసరం ఉందని, పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన వారిని దూరం చేయడం తగదని వారు అభిప్రాయపడ్డారు. నిస్వార్థంగా కష్టపడి పార్టీకి అండగా నిలిచిన వారికే నాయకత్వం దక్కాలని, అసలైన కాంగ్రెస్ శ్రేణులు ఇప్పుడు ఇందిరా వెంటే ఉన్నాయని ఈ సందర్భంగా కార్యకర్తలు స్పష్టం చేశారు. సింగపురం ఇందిరా పోరాటపటిమ, పార్టీకి చేసిన సేవలను గుర్తించి, ఆమెకు సముచిత స్థానం కల్పించాలని అధిష్టానాన్ని కోరారు. పార్టీ బలోపేతానికి, గెలుపు సాధనకు నిజమైన నాయకత్వం అవసరమని, ఇందిరా లాంటి నిబద్ధత గల నేతలకే ప్రధాన బాధ్యతలు అప్పగించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. కార్యకర్తల మనోభావాలను గౌరవించి, సరైన నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి వడ్లూరి మౌనిక, సీనియర్ నాయకురాలు నారగోని పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుజ్యోత్స్న, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి నాగయ్య, నాయకులు మాతంగి కుమార్, మరపాక శేఖర్, ప్రతీష్,ఐలపాక భూషణం,సంపత్ యాదవ్, తాటికాయల శరత్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుంది

- టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి
- వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో లాంఛనంగా ఐజేయూ సభ్యత్వం ప్రారంభం
- మండలాల వారిగా సభ్యత్వ నమోదుకు స్పెషల్ డ్రైవ్



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్‌లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్‌కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్‌పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్,పెండెం వేణు మాధవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్,జిల్లా కోశాధికారి బచ్చు పురు షోత్తం, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్య దర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చిరెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, వరప్రసాద్, ఎం.ఏ. నయీం, గన్ను సంతోష్, పులికంటి రాజేందర్, ముదిగిరి ఓదెలు, అల్లె రామారావు, ఖాదర్ పాషా, రాజేంద్ర ప్రసాద్, రాంమోహన్, బి. శ్రీహరి రాజు, కిరణ్ రెడ్డి, దామోదర్, ఎండి ఉస్మాన్ పాషా, గోపి తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీసులకు ప్రశంసలు

-ఫ్లాస్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి ఫ్లాస్కులను పంపిణీ చేసి, వారి అంకితభావాన్ని ప్రశంసించారు.ప్రత్యేకముగా శాలువాతో సన్మానించారు.అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారు. వారి సేవలను గుర్తించి, ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకాన్ వారికి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. వారి సేవలు అభినందనీయమైనవి" ఈ ఎండాకాలంలో సూర్యుడి తాపాన్ని ఎదురుకుంటూ విధులు నిర్వహించడం చాలా కష్టం అని అన్నారు. నీరు ఎక్కువగా తాగుతూ వీలైనంత వరకు నీడలో ఉంటూ సందర్భనికి తగ్గట్టు విధులు నిర్వహించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, ఎస్.బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు అనిల్, నాగేశ్వర్రావు, పాల్గొన్నారు.

## ఏపీఓను బదిలీ చేయాలి..



- సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డిఆర్‌డిఓ, పిడికి వినతి పత్రం

**మరిపెడ,తెలంగాణ ముచ్చట్లు :**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరిపెడ మండలం ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న మంగమ్మ దీర్ఘకాలికంగా ఒకే చోట గత 13 సంవత్సరాలుగా పనిచేస్తూ వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ మరిపెడ మండలంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి అవకతవకలు ఇటీవల కాలంలో భారీ స్థాయిలో బయటపడటం తన సొంత మండలంలోని తాను దీర్ఘకాలంగా పనిచేయడం వలన రాజకీయ ప్రాబల్యం ఉండటం వలన సాధారణ బదిలీలు జరిగిన కూడా తాను ఇక నుండి బదిలీ కాకుండా మళ్లీ ఇదే చోట యధావిధిగా పోస్టింగ్‌లో కొనసాగుతూ వస్తుంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన సాధారణ బదిలీలల్లో అందరూ ఏపీఓలు నాలుగు ఐదు సంవత్సరాలకి ఇతర మండలాలకు బదిలీ అయినారు కానీ మరిపెడ ఏపీవో మాత్రం గత 13 సంవత్సరాల నుండి మరిపెడ మండలం నుండి బదిలీ కాలేదు ఈ మండలం నుండి బదిలీ చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.

## వంట సామాగ్రిని పంపిణీ ..

- ఎమ్మార్వో ఎంపీడీఓ ఎంఈఓ పంపిణీ

**మరిపెడ, తెలంగాణ ముచ్చట్లు :**
ఃరాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గత నెల రోజులుగా మండల కేంద్రానికి సరఫరా చేస్తూ వస్తోంది.ఈ నేపథ్యంలో మరిపెడ మండలానికి కూడా 38 స్కూల్స్‌కు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి 10,20,30,50 కేజీల గిన్నె ఒకటి, 5 కేజీల కూర గిన్నెలు మూడు, స్టీల్ డబ్బాలు 5, స్టీల్ బకెట్స్ 3, స్టీల్ గంటెలు 3, సాంబారు గంటెలు 2, అన్నం కలిపే కపుగిరి 1 మంజూరు అయ్యాయి. వీటిని ఆయా స్కూల్స్ ప్రధానో పాధ్యాయులకు, ఎండిఎం నిర్వాహకులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో, ఎంపీడీఓ మాట్లాడుతూ ఈ నూతన వంట పాత్రలను వినియోగించుకుని మధ్యాహ్న భోజనం శుచిగా, శుభ్రంగా తయారు చేసి విద్యార్థుల ఆరోగ్యాన్ని తద్వారా భావి తరాల ఆరోగ్య భవిష్యత్ ను కాపాడాలని కోరారు.

## ఏప్రిల్ 2న హాలో బీసీ..చలో ఢిల్లీ

-బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో,
స్థానిక సంస్థల్లో 42 శాతం ఇవ్వాల్సిందే
-హాలో బీసీ..చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ
కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**హసన్‌పర్తి , తెలంగాణ ముచ్చట్లు :**
బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హాలో బీసీ..చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఆయన హన్మకొండలోని నక్కల గుట్టలో గల హరిత హొటల్ నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబో తున్నామన్నారు. చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో దేశంలోని 29 రాష్ట్రాల నుండి ఢిల్లీని బీసీల దండు ముట్టడించబోతుందని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదిలోగా కేంద్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లు కేంద్రం ఆమో దిస్తే విజయోత్సవ సభ పెడతామన్నారు. కేంద్ర ప్రభు త్వం ద్వంద వైఖరి అవలంబిస్తే కేంద్రంలోనే అగ్గి రాజేస్తామని హెచ్చరించారు. బీసీ నినాదాన్ని ఇక ఎవ్వరూ ఆపలేరన్నారు. బీసీలను అణగదొక్కాలని చూస్తే వదిలి పెట్టబోమన్నారు. బీసీలు సర్పంచులు, కౌన్సిలర్లు కూడా కారాదని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలకు అన్యాయం చేస్తే వెంటాడుతాం..మేలు చేస్తే గుండెల్లో దాచుకుంటామన్నారు. మా పోరాటంతోనే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. హాలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి మహిళలు, విద్యార్థులు, యువకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కాసాగోని అశోక్, అరేగంటి నాగరాజు, పెరుమాండ్ల అనిల్, మారపెల్లి సమ్మయ్య, తంగళ్లపెల్లి రమేష్, పంజాల మధు తదితరులు పాల్గొన్నారు.

## భోజన పదార్థాలను అదనపు కలెక్టర్ తనిఖీ







**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు :**
కాజీపేట మండలం కడిపికొండ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలోని వసతులను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి బుధవారం తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల కోసం వండిన భోజన పదార్థాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా స్టోర్ రూమ్‌లో భద్రపరిచిన బియ్యం సంచులు, వంట నూనెలు, ఆహార పదార్థాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం, ఇతర ఆహార పదార్థాలను విద్యార్థులకు అందిస్తున్నారా అని అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనం, వసతి సదుపాయాలు ఉండాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులకు సూచించారు.





## మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుం దని, గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమాలు పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గంజాయి కేసులతో పాటు గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్ర ణకు తీసుకుంటున్న చర్యలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, డిసిపి షేక్ సలీమా మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, వినియోగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సినిమా హాళ్లలో కూడా మత్తు పదార్థాల నియంత్రణకు స్లైడ్స్ వేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాల నిర్వహించాలన్నారు. అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విస్తృత ప్రచారం చేపట్టేందుకు క్రీడా, ఇతర రంగాలలోని సెలబ్రిటీలతో గంజాయి, ఇతరమత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారాన్ని చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, డీఎంహెచ్ఓ అప్ప య్య, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక వృద్ధి సాధించాలి

- ఏరియా సేవా అధ్యక్షురాలు స్వరూపరాణి దేవేందర్

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**
సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న వృత్తి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికవృద్ధి సాధించాలని ఏరియా సేవ అధ్యక్షురాలు జి స్వరూపరాణి దేవేందర్‌లు కోరారు. పట్టణంలోని సింగరేణి హై స్కూల్ ఆవరణలోని సేవ కేంద్రాన్ని బుదవారం ఆమె సంద ర్శించారు. సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటిషి యన్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ సెంటర్ లను సందర్శించారు. అలాగే కంప్యూటర్ డిసిఏ కోర్స్ శిక్షణ ముగించుకున్న వారికి ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ద్వారా మహిళలకు, యువతీ, యువకులకు ఎన్నో శిక్షణ కార్యక్రమాలను నిర్వ హించడం జరిగింద న్నారు. ఈ సంవత్సరం ఏరియాలో మహిళలకు, యువతులకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం, బ్యూటిషన్, కంప్యూటర్ కోర్స్ లు ప్రారంభిం చడం జరిగిందన్నారు. వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకుంటున్న మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడి ఎంతో కొంత సంపాదించుకొని వారి కుటుంబాలకు అండగా నిలబడాలని ఆమె ఆకాంక్షించారు. సేవా సమితి మహిళలు తయారు చేసిన వస్తువులు విక్రయించేందుకు హైదరాబాదు లోని శిల్పారామంలో ప్రతి సంవత్సరం జరుగు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ నాంపల్లిలో స్టాల్స్ నిర్వహిస్తున్నారని మహిళలు ఈ అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, మని, శిక్షకురాలు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## మార్చి 28న ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణకై ఎంపిక

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**
మార్చి 28న ఆర్మీ రిక్రూట్మెంట్‌లో రాత పరీక్షకు మరియు ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఫిజికల్, మెడికల్ టెస్ట్ నిర్వహించ పడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని నిరుద్యోగ యువత వరకు ఉద్దేశంలో పెట్టుకొని ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ అభ్యర్థులకు ఉచిత దేహదారుఢ్య, మెడికల్, వ్రాత పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఉచిత రాత పరీక్ష కు సంబంధించిన,శరీర దారుఢ్యముకి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మార్చి 28న అర్హత కలిగిన అభ్యర్థులకు ఉచితంగా ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉద్యోగం సాధించాలని, దీనికి 17 1/2 నుంచి 21 సంవత్స రాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా స్టేడియంకి వచ్చి పరీక్షలో పాల్గొనవచ్చును కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## కార్మికులపై వివక్షను వీడాలి

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**

ఓపెన్ కాస్ట్ గనుల్లోని సీహెచ్పీలలో పనిచేస్తున్న కార్మికులకు వేసవిని దృష్టిలో పెట్టుకొని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న యాజమాన్యం ఏరియా సిహెచ్పీలలో పనిచేస్తున్న కార్మికులకు పంపిణీ చేయకుండా వివక్షను ప్రదర్శించడం సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు సింగరేణి యాజమాన్యంపై తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఏరియా లోని ఆర్కేపి సీహెచ్పీలో పని స్థలాలను పరిశీలించి కార్మికులను కలిసి మాట్లాడుతూ సిహెచ్పిలో పనిచేస్తున్న కార్మికులకు వేసవికాలంలో ఎండలు ముదురుతున్నందున వేసవి ఉపశమన చర్యలు చేపట్టి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలని దుమ్ము నివారణ చర్యల్లో భాగంగా డస్ట్ మాస్కులు ఇవ్వాలని వారు కోరారు. ఓపెన్ కాస్ట్లో పనిచేస్తున్న కార్మికులకు పంపిణీ చేసిన విధంగానే ఏరియా సిహెచ్ పిల్లో పనిచేస్తున్న కార్మికులకు అవుట్ డోర్లో పని చేస్తున్న సివిల్, వర్క్ షాప్, సెక్యూరిటీ కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేలా గుర్తింపు సంఘం యజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని వారు సూచించారు. గుర్తింపు సంఘం అలసత్వం వల్ల సెప్టెంబర్లో ఇవ్వగా మిగిలిన ప్రమోషన్లను మార్చిలో ఇవ్వకుండా ఆలస్యం జరుగుతుందని వారు గుర్తింపు సంఘం పనితీరుపై విరుచుకు పడ్డారు. డిసెంబర్ నాటికి పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను భర్తీ చేయాలని, ఖాళీలతో సంబంధం లేకుండా షాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లు కల్పించాలని అంతే కాకుండా శాంప్లింగ్ మజ్దూర్ ప్రమోషన్లలో శాంప్లింగ్ అసిస్టెంట్ కేటగిరి 2 ఇచ్చేలా క్యాడర్ స్కీమును సవరించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళి కి అందచే శారు. ఈ కార్యక్రమంలో సీహెచ్పి పిట్ సెక్రెటరీ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటాం



**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

కమిష్నర్ కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశలకు ఆనుగుణమగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు, బ్రూణ హత్యలకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య ప్రత్యేక బృందంతో కలసి తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో రికార్డు లు, సర్టిఫికేట్లు స్కాన్నింగ్ మెషిన్లు ఫామ్ ఎఫ్ ఆన్లైన్, ఆఫ్ లైన్ రికార్డులు చూడటం జరిగింది. PC&PNDT and MTP ఆక్ట్ ప్రకారం నిభంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని ధరల పట్టిక, గర్భిణీల పూర్తి వివరాలు, రిఫర్ చేసిన డాక్టర్ వివరాలు రికార్డ్లలో నమోదు చేయడంతో పాటు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. సందర్శకులకు కనిపించే విధంగా వెయిటింగ్ హాల్, స్కాన్ రూమ్లో లింగ నిర్ధారణకు సంబంధి ంచిన బోర్డును అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలన్నారు. స్కాన్ రిపోర్టు లను, స్కాన్ ఇమేజ్లను 2 సం.లు భద్రపరచాలన్నారు. సంతా న సాఫల్య కేంద్రాలు చట్టానికి లోబడి పని చేయాలన్నారు. ఎంటీపి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు మాత్రమే నిభంధనలకు లోబడి అబార్షన్స్ చేయాలనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు లేకుండా అర్హత లేని డాక్టర్లు అబార్షన్స్ చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలో గమనించినలో పాలను అనుసరించి నోటిస్లు జారీ చేయడం జరుగ్తుందన్నారు. ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పిసిపిఎన్డిటి ఆక్ట్లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపైన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్. ఏ. అప్పయ్య, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ మంజుల, మహిళా శిశు సంక్షేమ శాఖ సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి హైమవతి, వరంగల్ కమిషనరేట్ భరోసా సెంటర్ నుండి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు బోయిన మంగ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తప్పకుండా పాటించాలి



**- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు. బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య మాట్లాడుత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువు భూములలో ఆక్రమణలు జరిగితే వెంటనే రికవరీ చేయాలి

- ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు
- పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి
- మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి -తెలంగాణ ముచ్చట్లు :**

రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం, కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలంలోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పుర పాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ ంలో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ, జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పులు సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు. చెరువు భూములలో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. మంథని పట్టణ ంలో నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చే యాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయానికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరువైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠ శాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను వేగ వంతంగా పూర్తి చేయాలని, ఆన్లైన్ దరఖాస్తుల ను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు, ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు, పాల్గొన్నారు.

## శానిటేషన్‌లో పిన్ పాయింట్ ప్రోగ్రాంను అమలు చేయాలి



- పిన్ పాయింట్ ప్రోగ్రాం షెడ్యూలు.. పాటించని జవాన్‌కు షోకాజు నోటీసు
- ట్రేడ్ ఆస్తి పన్ను వసూళ్ల తీరు పరిశీలన....

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

సమర్ధ శానిటేషన్ నిర్వహణలో భాగంగా శానిటేషన్ అధికారులు సిబ్బంది పిన్ పాయింట్ ప్రోగ్రాం ను అమలు చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగర పరిధి 61 వ డివిజన్ సిద్ధార్థ నగర్లో బుధవారం కమిషనర్ సానిటేషన్తో పాటు ట్రేడ్,ఆస్తి పన్నుల వసూళ్ల తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ శానిటేషన్ పిన్ పాయింట్ ప్రోగ్రాంను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించిన జవాన్‌కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. శానిటరీ ఇన్స్పెక్టర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి వార్డులో పిన్ పాయింట్ ప్రోగ్రాం అమలు అయ్యేలా చూడాలని, పారిశుధ్య సిబ్బంది స్వీపింగ్, డ్రైన్ క్లీనింగ్‌లకు చెందిన లాగ్ బుక్ ఖచ్చితం గా నిర్వహించేలా చూడాలని, సమయ పాలన పాటించాలని, ప్రతి చెత్త తరలింపు వాహనం రెండు ట్రిపు లు వేయాలని అన్నారు. ఆస్తి, ట్రేడ్ పన్ను వసూళ్లకు ఏర్పాటు చేసిన బృందాలు ఖాజీపేట పరిధిలో 6బృందాలు, కాశీబుగ్గ పరిధిలో ఏర్పాటు చేసిన 5బృందాలు ప్రతి రోజు రూ. 50 లక్షల చొప్పున ఆస్తి, ట్రేడ్ పన్నులు వసూళ్లు జరుపుతూ, దానికి సమాంతరంగా శానిటేషన్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. సిద్ధార్థ నగర్లో రోడ్డు మీద ఇసుక వేసి నిర్మాణం చేస్తున్న యజమానికి పెనాల్టీ విధించాలని కమిషనర్ సి ఏం హెచ్ ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పరిహారంపై మంత్రి సమీక్ష

**అమరావతి, తెలంగాణ ముచ్చట్లు :**

కూటమి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, ప్రాజెక్టు కోసం తమ విలువైన భూములు, ఆస్థులు, ఇళ్ళు త్యాగం చేసిన నిర్వాసితుల క్షేమం కూడా అంతే ముఖ్యం అని అన్నారు మంత్రి నిమ్మ ల రామానాయుడు. అమరావతి సచివాలయంలో పోలవ రం నిర్వాసితులకు అందాల్సిన పరిహారం, పునరావాసంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు గత అయిదేళ్ళలో ఒక్క రూపాయి నష్టపరిహారం గానీ, కాలనీల నిర్మాణానికి అరబస్తా సిమెంట్ పనులు కూడా చేయలేదు అని, గత జగన్ ప్రభుత్వం నిర్వాసితులను పట్టించుకోకపోవడంతో, తమ ను తెలంగాణలో కలిపేయమని నిర్వాసితులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు అని అన్నారు. నాడు 2017లో రూ. 800 కోట్లు జమ చేసిన చంద్రబాబే, మరలా ఏడేళ్ళ తరువాత నిర్వాసితుల కష్టాలు తీర్చేలా, మరో 800 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసి, సంక్రాంతి కానుక అందించారు అని గుర్తు చేసారు. జగన్ సిఎం అయ్యాక పోలవరం నిర్వాసితుల వైపు కన్నెత్తి కూడా చూడకపోగా, పునరావాస కాలనీల్లో ఒక్క ఇంటిని కూడా పూర్తి చేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిన రూ. 3385 కోట్ల రియంబర్స్మెంట్ నిధులను కూడా, ప్రాజెక్టు నిర్మాణానికి గానీ, నిర్వాసితులకు గానీ, అందించకుండా దారి మళ్ళించి దోచుకున్న దుర్మార్గుడు జగన్ అని విమర్శించారు. పోలవరం ప్రాజె క్టును విధ్వంశం చేసినట్లే, నిర్వాసితులను సైతం నిలువు నా జగన్ ముంచేశాడు అని అన్నారు. రాడార్ సర్వే ప్రకారం మొత్తం 75 పునరావాస కాలనీలకు గానూ, 26 కాలనీలను నాటి టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేయగా, మిగిలిన 49 పునరావాస కాలనీల నిర్మాణ పనులను సైతం వేగవంతం చేసేలా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. నిర్వాసిత గ్రామాల్లో ఏప్రియల్ నెలాఖ రులోగా గ్రామసభలు, ఆర్అండ్ఆర్ కాలనీల గుర్తింపు, పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి నిమ్మల. మిగిలిన నిర్వాసిత కాలనీల్లో నిర్మాణ పనులు పూర్తి చేసేలా, జూలై 15 లోగా టెండర్ల ప్రక్రియ పూర్తవ్వాలి అని, కొత్తగా గుర్తించిన కాలనీలు సైతం 2026 జూన్ కల్లా పూర్తి చేసి, నిర్వాసితులను తరలిం చేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫేజ్-2లో 45.72 మీటర్లకు ఆర్అండ్ఆర్ కు సంబంధించిన అంచనాలను కూడా సిద్ధం చేసి, కేంద్ర ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్ళి నిధులు సాధిస్తాం అని తెలిపారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ ఆర్ కమీషనర్ రాంసుందర్ రెడ్డి, ఈఎన్‌సిఎం. వెంకటేశ్వరరావు, పోలవరం ప్రాజెక్ట్ పరిపాలన్నాధికారి కే. అభిషేక్, స్పెషల్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, ఎపిఈడబు ల్యూఐడిసి, హౌసింగ్, ఆర్ అండ్‌బి చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## ధర్మ బిక్షం జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ నల్లగొండపార్లమెంటు సభ్యులు ధర్మబిక్షం జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు గౌడ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం బద్దం ఎల్లారెడ్డి భవన్లో ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజు గౌడ్ లు మాట్లాడు తూ దున్నే వానికి భూమితో పాటు గీసే వాడికే చెట్టు నినాదం ఇచ్చి గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన మహనీయుడు ధర్మబిక్షం గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆనాడు కార్మికులందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చి గీతా పనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కా రం కోసం ప్రభుత్వాలపై పోరాడి వారి హక్కులను సాధించిన గొప్ప నాయ కుడని వారు అభివర్ణించారు. తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధు లు చివరి శ్వాస వరకు ప్రజల అభ్యున్నతి కోసం నిర్విరామంగా కృషి చేసి భవిష్యత్ తరాలకు గొప్ప మార్గ దర్శిగా నిలిచిన మహనీయుడు ధర్మ బిక్షం అని అన్నారు. హైదరాబాదులో రెడ్డి హాస్టల్ ప్రేరణతో సూర్యాపేట కేంద్రంగా తెలుగు భాష విద్య ప్రాథమిక అవసరాన్ని గుర్తించి చాలామంది విద్యారంగానికి ఆకర్షించే విధంగా సూర్యపేట కేంద్రంగా హాస్టల్ నెలకొల్పి ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పిన గొప్ప వ్యక్తి ధర్మబిక్షం అని పేర్కొన్నారు. ధర్మబిక్షం ఆశయ సాధన కోసం నేటి యువత పోరాటాలకు సిద్ధం కావాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజుగౌడ్‌లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికం ఠరెడ్డి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు నాయకులు రామా రావు వెంకటేష్, హేమంత్, రాము, తురక సురేందర్ రెడ్డి,ఏం రాజు మహేష్, సందీప్, అజయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటిఎస్‌ను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :**



వన్ టైం సెటిల్మెంట్( ఓటిఎస్) స్కీమ్ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ పొందాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం నకు చెందిన ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని చెల్లిస్తే, ఆస్తి పన్నుపై 90శాతం పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90శాతం వడ్డీ/ పెనాల్టీలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇదివరకే పన్నులు చెల్లించిన వారికి భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని, ఈ సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే వర్తిస్తుందని, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం



**ఇంటర్‌నెట్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు :**
పశ్చిమాసియాలో ఎలాంటి సంఘర్షణలు ఎదురైనా భారతీయ వాణిజ్య రంగానికి సంక్షోభం తప్పదు. చమురు, సహజ వాయువు, ఎరువులు, తదితర ముఖ్య అవసరాలు సరిగ్గా సరఫరా కాక, వాణిజ్యంలోనే కాదు, ప్రజల జీవన విధానంలో కూడా ఒడిదుడుకులు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా చమురు సంక్షోభం సంభవిస్తే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధర ఒక్కసారిగా పెరిగిపోతుంది. మనకు ఎఉకవగా చమురును, గ్యాస్‌ను సరఫరా చేసేది రష్యా, ఇరాన్ దేశాలే. ఆయా దేశాల నుంచి సరఫరాకు ఆటంకాలు ఏర్పడితే మన దేశం భారీగా అంతర్జాతీయ మార్కెట్‌కు మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది ఫిబ్రవరిలో రష్యా నుంచి మనదేశానికి ముడి చమురు దిగుమతులు రోజువారీ సరాసరిన (మిలియన్ పెర్ డే) 1.41 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశం. జనవరి నాటికి రోజువారీ 1.49 మిలియన్ బ్యారెళ్ల వంతున తగ్గిపోగా అంతకన్నా ఇప్పుడు తగ్గడం గమనార్హం. కార్గో ట్రాకింగ్ ఏజెన్సీ వోర్టెక్స్ వివరాల ప్రకారం ఈ ఏడాది ఫిబ్రవరిలో రోజువారీ మొత్తం 4.77 మిలియన్ బ్యారెళ్లుగా చమురు దిగుమతులు జరిగాయి. జనవరిలో రోజువారీ మొత్తం 4.76 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు కాగా పెద్దగా మార్పు లేదు. అయితే ఈ మార్చి, ఏప్రిల్ నెలల్లో మరింతగా చమురు దిగుమతులు క్షీణిస్తాయని వోర్టెక్స్ చెబుతోంది. దీనికి కారణం అమెరికా ఆఫీస్ ఆఫ్ ఫారెస్ అసెట్స్ కంట్రోల్ (ఒఎఫ్‌ఎసి) జనవరి 10 న విధించిన ఆంక్షలే.అయితే ఈ లోటును పశ్చిమాసియా దేశాలు భర్తీ చేస్తాయని ఎపిఎసి అనాలిసిస్ వోర్టెక్స్ అధినేత ఇవాన్ మేథ్యూ వెల్లడించారు. రష్యా చమురు ఉత్పత్తిదారులైన గాజ్‌ప్రోమ్ నెఫ్ట్, సర్గుట్ నెఫ్ట్ గ్యాస్‌లతో పాటు దాదాపు 180 ట్యాంకర్లపై తాజాగా జనవరి 10న అమెరికా ఆంక్షలు విధించింది. రష్యాకు రెవెన్యూ రాకుండా అడ్డుకోవడమే దీని వెనుక ఉన్న ఆంతర్యం. ఉక్రెయిన్‌పై యుద్ధం సాగించడానికే రష్యా ఈ ఆదాయాన్ని ఖర్చు పెడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఫలితంగానే రష్యా చమురు కార్గో నౌకలు ఫిబ్రవరి 27 నాటికి అమెరికా ఆంక్షల సుడిలో చిక్కుకోవలసి వచ్చింది.2024 మొదటి ఏడు మాసాలు (జనవరి జులై) ఇజ్రాయెల్, జోర్డాన్, లెబనాన్ దేశాలకు భారత్ నుంచి వాణిజ్యంలో సంఘర్షణలు తప్పలేదు. భారత్ నుంచి ఇజ్రాయెల్‌కు 63.3 శాతం వరకు ఎగుమతులు పతనమయ్యాయి. దీని విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఆర్గానిక్ కెమికల్స్, పెట్రోలియం ఉత్పత్తులు, డైమండ్స్, ఎగుమతులకు గండి పడిందని వాణిజ్య విభాగం వెల్లడించింది. అలాగే జోర్డాన్‌కు ఎగుమతుల్లో 38 శాతం అంటే 638 మిలియన్ డాలర్ల వరకు, లెబనాన్‌కు 7% అంటే 198 మిలియన్ డాలర్ల వరకు ఎగుమతులు పతనమై భారత్‌కు నష్టాలు సంభవించాయి. 2024 వరకు అంతకు ముందు ఏడేళ్లుగా ఏటా 3% వంతున ముడిచమురు ఉత్పత్తిలో తగ్గుదల కనిపిస్తోంది. ఉత్పత్తిలో తగ్గుదల ఉంటున్నా వినియోగం పెరుగుతుండడంతో భారత్ దిగుమతులపై ఎక్కువగా ఆధారపడవలసి వస్తోంది. 2017 నుంచి 2024 వరకు 86 నుంచి 89 శాతం వరకు దిగుమతులపైనే దేశం ఆధారపడవలసి వచ్చింది. భారత ఇంధన వినియోగ చిత్ర 2024 ఆర్థిక సంవత్సర నివేదికలో ఇదో భాగం. దేశం ఇంధనాన్ని సేకరించడం, ఉత్పత్తి, వినియోగం తాలూకు ఆమూలాగ్ర డేటాను ఈ నివేదిక అందిస్తోంది. కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ నేతృత్వంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బిఇఇ)ఈ నివేదికను రూపొందించింది. 2024 ఆర్థిక సంవత్సరంలో మొత్తం సరఫరా అయిన ఇంధనం 910 మిలియన్ టన్నులు కాగా, ఇందులో బొగ్గు నుంచి 60%, చమురు నుంచి 28%, గ్యాస్ నుంచి 7%, శిలాజేతర వనరుల నుంచి 5% సరఫరా అయింది. స్వదేశీ చమురు ఉత్పత్తి 2017 ఆర్థిక సంవత్సరంలో 36 మిలియన్ టన్నులు కాగా, 2024 నాటికి 29.4 మిలియన్ టన్నులకు తగ్గిపోయింది. వార్షిక రేటు 3% వరకు తగ్గుతూ వస్తోంది. ఈ తగ్గుదలకు అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు 2019లో హైడ్రోకార్బన్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ లైసెన్సింగ్ (హెచ్ఇఎల్‌పి) వంటి ప్రక్రియను అమలుచేసే చర్యలను తీసుకుంది.ఎంపికైన చమురు క్షేత్రాల్లో తగిన సాంకేతిక విధానాలు అమలు చేసి చమురు ఉత్పత్తిని సాధించడమే ఈ విధానం లక్ష్యం. చిన్న, మధ్యతరహా స్థాయిలో చమురు పరిశోధనలను కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ద్వారా ఆయా సంస్థలను ప్రోత్సహిస్తోంది. ప్రభుత్వ నిర్వహణలోని ఒఎన్‌జిసి, ఆయిల్ ఇండియా సంస్థలు క్రమంగా 65 శాతం, 11 శాతం వరకు 20232024 సంవత్సరంలో చమురును అందించగలిగాయి. మిగతా 24 శాతం ముడిచమురు ఉత్పత్తి ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్ట్ (పిఎస్‌సి) లేదా రెవెన్యూ షేరింగ్ కాంట్రాక్ట్ (ఆర్ఎస్‌సి) ద్వారా లభించింది. 2024 ఏప్రిల్ 1 నాటికి సమతుల్యతలో తిరిగి పొందగలిగిన చమురు నిల్వలు 671.4 మిలియన్ టన్నులుగా భారత్ అంచనా వేసింది. అంతకు ముందు సంవత్సరం నాటి 669.47 మిలియన్ టన్నుల నిల్వలతో పోల్చుకుంటే 0.3 శాతం ఎక్కువ.స్వదేశీ చమురు ఉత్పత్తి కన్నా డిమాండ్ ఎక్కువగా ఉండడంతో చమురు దిగుమతులపై ఆధారపడడం మరింత ఎక్కువ అవుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేస్తోంది. ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతి దారైన భారత్ 2024లో 234 మిలియన్ టన్నుల చమురును సేకరించుకోగలిగింది. సరఫరా కావలసి చమురులో 86% 2017 లోను, 89% 2024 లోనూ దిగుమతి చేసుకోవలసి వచ్చింది. కొవిడ్ మహమ్మారి సమయంలో చమురు దిగుమతులు తాత్కాలికంగా 2021- 22లో తగ్గాయి. భారీ స్థాయిలో దిగుమతి చేసుకున్నామంటే రిఫైన్డ్ పెట్రోలియం ఉత్పత్తుల వినియోగం భారీగా పెరుగుతున్నట్టే భావించక తప్పదు. 2024 ఏప్రిల్ 1నాటికి ఏడాదికి 256.8 మిలియన్ టన్నుల చమురును రిఫైనింగ్ చేసే సామర్థం భారత్‌కు ఉందని తేలింది. దీంతో ప్రపంచంలో అమెరికా, చైనా, రష్యా తరువాత నాలుగో రిఫైనర్‌గా భారత్ నిలుస్తోంది.



# అప్పులు ఉన్నా ఐటీ తీవి

**- తెలంగాణపై లోకసభలో కేంద్రమంత్రి**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఎదుగుదల పథంలో ఉన్నప్పటికీ, దాని అప్పుల భారం గురించి కేంద్ర ప్రభుత్వం ఇటీవల లోక్‌సభలో కీలక వివరాలను వెల్లడించింది. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ప్రకారం, తెలంగాణ రాష్ట్ర అప్పు ప్రస్తుతం రూ.4,42,298 కోట్లుగా ఉంది. ఈ మొత్తంతో దేశంలోని రాష్ట్రాల అప్పుల జాబితాలో తెలంగాణ 24వ స్థానంలో నిలిచింది. ఈ అప్పులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చినప్పటికీ, అదే సమయంలో రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో గణనీయమైన పురోగతి కనిపిస్తోంది. గత ఆరు సంవత్సరాల్లో 10,189 ఐఖీ కంపెనీలు ప్రారంభమవ్వడం దీనికి నిదర్శనం.కేంద్ర మంత్రి హర్ష మల్హోత్రా ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ కంపెనీలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చాయి. గత ఐదేళ్లలో ఈ సంస్థల ద్వారా రూ.14,865 కోట్ల టర్నోవర్ సాధించడం గమనార్హం. అయితే, అదే కాలంలో 3,369 ఎ సంస్థలు మూతపడటం కూడా ఆందోళనకర విషయం. ఈ గణాంకాలు తెలంగాణలో ఎ రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, దాన్ని నిలబెట్టుకోవడంలో సవాళ్లు ఉన్నాయని సూచిస్తున్నాయి.రాష్ట్రంలో అప్పులు పెరగడానికి వివిధ కారణాలు ఉండవచ్చు. మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర ఖర్చులు ఇందులో భాగంగా ఉంటాయి. అయినప్పటికీ, ఎ రంగం ద్వారా వచ్చే ఆదాయం ఈ అప్పుల భారాన్ని తగ్గించే దిశగా ఒక అవకాశంగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్‌ను ఎ హబ్‌గా మార్చడంలో సాధించిన విజయం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అయితే, సంస్థలు మూతపడకుండా నిరంతరం వృద్ధిని కొనసాగించేందుకు వ్యూహాత్మక చర్యలు అవసరం.మొత్తంగా, తెలంగాణ ఆర్థిక స్థితి ఒక వైపు అప్పుల భారంతో కొనసాగుతుండగా, మరో వైపు రంగంలో అవకాశాలతో సమతుల్యం పాటిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను సమర్థవంతంగా నిర్వహించగలిగితే, భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. ఐఖీ కంపెనీల సంఖ్యను పెంచడంతో పాటు వాటి దీర్ఘకాలిక ఉనికికి ప్రణాళికలు రూపొందించడం ద్వారా అప్పులను నియంత్రించే దిశగా అడుగులు వేయవచ్చు.

# తెరపైకి మరో భార్య బాధితుడు

**బెంగళూరు, తెలంగాణ ముచ్చట్లు :**
చెన్నై టెక్ బిలియనీర్ ఇంటి వ్యవహారం రచ్చకెక్కింది. లక్ష కోట్ల కంపెనీలకు అధిపతి అయిన ప్రసన్న శంకర్ భార్య బాధితుడు అయ్యాడు. ఆయన వ్యక్తిగత జీవితం హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ హెచ్ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ప్రసన్న శంకర్ నారాయణ ప్రస్తుతం తన భార్య దివ్య శశిధర్‌తో విడాకుల వివాదంలో చిక్కుకున్నారు. పోలీసులు అరెస్ట్ చేస్తారేమోనని భయపడి ప్రస్తుతం తాను పరారీలో ఉన్నానని ప్రసన్న శంకర్ నారాయణ స్వయంగా సోషల్ మీడియాలో పోస్టు చేశారు.. దీంతో ఇది దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో పోలీసులు ఈ విషయంపై స్పందించారు.. తాము అరెస్టు చేయమని చెప్పడంతో ఈ వివాదానికి కాస్త బ్రేక్ పడినట్లయింది.. ఈ క్రమంలో ప్రసన్న శంకర్ పోలీసులపై కూడా పలు ఆరోపణలుచేశారు.హెచ్ఆర్ టెక్ స్టార్టప్ 'రిప్లింగ్' సహ వ్యవస్థాపకుడు, అనేక స్టార్టప్ కంపెనీల్లో పెట్టుబడిదారుడిగా ప్రసన్న శంకర్ నారాయణ వ్యవహరిస్తున్నారు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు.. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంత కాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, అమె కుమారుడు అమెరికా పౌరులు. ఈ నేపథ్యంలో, భరణంగా నెలకు తొమ్మిది కోట్ల రూపాయలు చెల్లించాలని దివ్య డిమాండ్ చేయగా, దీనిపై చర్చలు జరుగుతున్నాయి. టెక్ వ్యవస్థాపకుడు ప్రసన్న శంకర్ సోషల్ మీడియాలో సంచలన ఆరోపణలు చేశారు. తన నుండి విడిపోయిన భార్య, చెన్నై పోలీసులు తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తిరుచ్చిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి పట్టభద్రుడయిన శంకర్, సింగపూర్‌కు చెందిన క్రిప్టో సోషల్ నెట్‌వర్క్ వ్యవస్థాపకుడు. తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని తెలుసుకున్న తర్వాత తనకు కష్టాలు ఎదురయ్యాయని ఆరోపించాడు. తన భార్య ద్రోహానికి ఆధారాలు దొరికిన తర్వాత, ఆమె విడాకుల కోసం భారీగా పరిహారాన్ని కోరిందని శంకర్ పేర్కొన్నాడు. చర్చలు నిలిచిపోయినప్పుడు, ఆమె తనపై గృహ హింస ఆరోపణలు చేస్తూ తప్పుడు పోలీసు ఫిర్యాదు దాఖలు చేసిందని ఆరోపించాడు. భారతదేశంలో కాకుండా అమెరికాలో విడాకుల కోసం దాఖలు చేయడం ద్వారా ఆమె ప్రయోజనం పొందడానికి ప్రయత్నించిందని, ఎందుకంటే భారతదేశంలో తాను విడాకులకు దరఖాస్తు చేసుకున్నానని కూడా అతను చెప్పాడు.

ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతులు. వారికి తొమ్మిదేళ్ల కుమారుడు ఉన్నాడు. కొంత కాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో అమెరికా కోర్టులో విడాకుల పిటిషన్ దాఖలైంది. దివ్య, ఆమె కుమా రుడు అమెరికా పౌరులు. ఒప్పందంలోని నిబంధనల ప్రకారం, అతను తన భార్యకు సుమారు రూ.9 కోట్ల రూపాయలు, అలాగే నెలకు రూ.4.3 లక్షలు చెల్లించాల్సి ఉంది, అదే సమయంలో వారి కొడుకు ఇద్దరి కస్టడీలో ఉం డాలి. తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని, ఈ విషయమై గొడవలు జరిగాయని అంటున్నాడు ప్రసన్న. తన కుమారుడిని కిడ్నాప్ చేసినట్టు దివ్య ఫిర్యాదు చేసిందని, అంతర్జాతీయ పిల్లల అక్రమ రవాణాకు సంబంధించిన సెక్షన్లతో కేసు నమోదైందని తెలిపాడు. అమెరికా పోలీసులు, కోర్టు ఈ ఆరోపణలను విచారించి, అవి నిరాధారమైనవని తేల్చి తనకు అనుకూలంగా తీర్పునిచ్చాయన్నాడు. ఆ తర్వాత కూడా నేను దాడి చేసి అత్యాచారం చేసినట్టు, నగ్న వీడి యోలు సర్క్యులేట్ చేస్తున్నట్టు దివ్య తనపై సింగపూర్ లో ఫిర్యాదు చేయగా, సింగపూర్ పోలీసులు తనకు క్లీన్ చిట్ ఇచ్చారని తెలిపాడు.అమెరికా కోర్టు ప్రసన్నకు ప్రతి వారాం తంలో కుమారుడితో గడిపేందుకు అనుమతినిచ్చింది. వారం క్రితం దివ్య తన కుమారుడితో అమెరికా నుంచి చెన్నైకి వచ్చింది. అమెరికా కోర్టు ఆదేశాల మేరకు, ప్రసన్న తన స్నేహితుడు గోకుల్ ద్వారా కుమారుడిని వీకెండ్ లో తీసుకు వెళ్ళాడు. అయితే, దివ్య తన కుమారుడిని ప్రసన్న కిడ్నాప్ చేశాడని చెన్నై పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే కుమా రుడు తనతో సంతోషంగా ఆడుకుంటున్నాడని ప్రసన్న సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. దివ్య ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయని పోలీసులు, డబ్బుల కోసం డిమాండ్ చేశారని ప్రసన్న ఆరోపించారు. కొడుకును కిడ్నాప్ చేసినట్టు తన భార్య దివ్య ఫిర్యాదు చేయడంతో, ప్రస్తుతం తాను చెన్నై పోలీసుల నుంచి తప్పించుకుని తిరుగుతున్నానని. పోలీసులు ట్రాక్ చేస్తున్నారని ప్రసన్న శంకర్ వాపోయాడు.

ప్రసన్న శంకర్ ఒక కామ పిశాచి అని దివ్య సంచలన ఆరోపణలు చేశారు. రహస్యంగా మహిళల వీడియోలు రికార్డు చేసేవాడ ని తెలిపారు. ఈ కారణంగానే అతడు సింగపూర్‌లో అరెస్ట య్యాడని, ఆ తర్వాత విడుదలయ్యాడని చెబుతున్నారు. ఏది ఏమైనా వీరి వ్యవహారం ప్రస్తుతం రచ్చకెక్కింది. విడాకులకు దారి తీసిన పరిస్థితులను తన ఎక్స్ వేదికగా వెల్లడించాడు ప్రసన్న శంకర్ నారాయణ? తన భార్య దివ్యకు వివాహేతర సంబంధం ఉందని.. దీనిపై గొడవలు జరిగాయని తెలిపాడు.. తన భార్య తనపై అత్యాచారం, గృహ హింస, అపహ రణ ఆరోపణలు చేసిందని.. పోలీసులలోని తన సంబంధా లను ఉపయోగించుకుని నిరాధారమైన ఆరోపణలతో తనను హింసించిందని ప్రసన్న శంకర్ ఆరోపించారు.అయితే భర్త ప్రసన్న శంకర్ నారాయణపై భార్య దివ్య సంచలన ఆరోపణలు చేశారు. ప్రసన్న శంకర్ నారాయణ ఒక కామపిశాచి అని, రహస్యంగా మహిళల వీడియోలు రికార్డు చేసేవాడని ఆరోపించారు. ప్రసన్న శంకర్ నారాయణ, దివ్య దంపతుల విడాకుల వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## పిర్యాదుదారుడే
# నిందితుడు!

**సికింద్రాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
సుడో పోలీస్ కేసును 30 గంటల్లోనే సికింద్రాబాద్ బోయిన్ పల్లి పోలీసులు ఛేదించారు..ఫిర్యాదు దారుడే అసలు నిందితుడని తెల్చడంతో పాటు సహకరించిన అతడి స్నేహితుడ్ని కూడా కటకటాల వెనక్కు నెట్టారు. 5లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.గ్లొబల్ కంపేనీలో ఉద్యోగం చెస్తున్న అరుణ్ కుమర్ కు కంపేనీ డబ్బును కాజేయలని దుర్బుద్ధి పుట్టింది. మరో బ్రాంచి లో డబ్బులు డెలివరీ ఇచ్చే సమయంలో పోలీసులు తనిఖీ పేరుతో ఆపి బ్యాగు తీసుకోని వెళ్ళిపోయరంటూ కట్టుకథ అల్లి బోయిన్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.. దీంతో సుడో పోలీస్‌గా అనుమనించిన పోలీసులు దర్యాప్తు జరపగా. సీసీ కెమెరాల్లో ఎటువంటి అనవాళ్ళు లభించకపో వడంతో.. అతని మోబైల్‌ను పరిశీలించిన అందులో కూడ ఎటువంటి అనుమానం కలగకుండా కాల్ డేటాను డిలీట్ చేశాడు. దీంతో కాల్ లిస్ట్ తెప్పించి పరిశీలించిన పోలీసులు. సంఘటనకు ముందు అతని మిత్రుడు సమరేంద్ర తో మాట్లాడినట్టు గుర్తించి..అతని ఇంటికి వెళ్ళి తనిఖీ చేయగా..ఐదు లక్షలు లభ్యమయ్యాయి..దీంతో సూత్రదారి అరుణ్‌తో పాటు తన ఇంట్లో స్వాహా నగదును దాచుకున్న సమరేంద్ర ను ఆరెస్ట్ చేసి ఐదు లక్షలు నగదు పోలీసులు స్వాధీనం చెసుకొని ఇద్దరిని రిమాండ్ కు తరలించారు.

## పంచాయతీ రాజ్ సవరణ బిల్లుపై
# మంత్రి సీతక్క సమాధానాలు



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
పంచాయతీరాజ్ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారు. ఈ బిల్లుపై చాలామంది సభ్యులు విలువైన సూచనలు చేశారు. ఈ బిల్లులో లేని అంశాలను సభ్యులు ప్రస్తావించారు.సభ్యులు ప్రతిపాదనలు పంపితే పరిశీలిస్తాము. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట వరకు షెడ్యూల్ ఏరియాలో గుర్తించారు. ఆ చట్టాన్ని 1/70 గా పిలుస్తారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రతేక హక్కులు కల్పించేందుకు, అభివృద్ధి జరిగేందుకు 1/70 కృషి చేస్తుంది. రాష్ట్ర పతి ఉత్తర్వులు మేరకు ఏజెన్సీ గ్రామాలను గుర్తించారని అన్నారు. ఆ చట్టం అమల్లో ఏమన్నా సమస్యలు వుంటే పరష్కరిస్తాము. మాకు మున్సిపాలిటీ కావాలి అని ఎన్నో గ్రామ ప్రజలు అడుగుతున్నారు. మున్సిపాలిటీలు అయితే డెవలప్ అయితామని ప్రజలు భావిస్తున్నారు. ములుగు జిల్లా కేంద్రం అయినా మునిసిపాలిటీ చేయలేదు, కానీ ఇప్పుడు మనం ములుగును మున్సిపాలిటీగా చేసుకుంటున్నాం. ప్రజల అభిప్రాయం, కలెక్టర్లు పంపిన ప్రతిపాదనలు ఆధారంగా మున్సిపాలిటీలుగా అప్డేట్ చేస్తున్నాం. చానా మండలాల్లోని గ్రామాలను ఇతర జిల్లాల్లో కలిపారు. స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నో గంధరగోళాలు తలెత్తుతున్నాయి. కొన్ని గ్రామాలు ఒక మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉంటున్నాయి రెవిన్యూ పరిధి వేరే మండలంలో ఉంటుంది. ఆ సమస్యలకు పరిష్కారం చూపుతాం. ఇద్దరు పిల్లల నిబంధన ఎట్టేయాలని అడుగుతున్నారు క్యాబినెట్, సీఎంతో చర్చిస్తాం. కొత్త గ్రామపంచాయతీల లో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి అన్న ప్రతిపాదనను పరిశీలిస్తాం. గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని కొందరు సభ్యులు ప్రస్తావించారు వాటిని పరిష్కరిస్తున్నాం.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును మన ఆమోదించుకున్నాం. కేంద్రం ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే రిజర్వేషన్లు పెరుగుతాయి. అన్ని పార్టీలు కేంద్రం మీద ఒత్తిడి తేవాలని అన్నారు. శాసన మండలి బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించింది.

# ఆరు పథకాల అమలు కాలేదని బీజేపీ నిరసన

**యాదాద్రి, తెలంగాణ ముచ్చట్లు :**
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎస్ లింగోటం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు పథకాలు అమలుపరచలేదని పెద్ద ఎత్తున మహిళల నుండి దరఖాస్తులను సేకరిస్తున్న బిజెపి శ్రేణులు ఈ కార్యక్రమంలో మునుగోడు బిజెపి కన్వీనర్ దూడలబిక్షం, శాగ చంద్రశేఖర్ రెడ్డి, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. తరువాత బీజేపీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ఆరు పథకాలు అమలు పరచాలని మరియు ఆసరా పింఛన్లు 4000 రూపాయలు మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతున్న అమలు పరచలేదని దానికి నిరసనగా మునుగోడు నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో దరఖాస్తుల స్వీకరిస్తున్నాం ఈ కార్యక్ర మానికి మహిళల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తుం ది... కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుపరిచే వరకు బిజెపి పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని తెలిపారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని

# ఎంపొందిస్తాయి



**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు:** కోహెడ మండల కేంద్రంలోని మస్జీద్ ప్రాంగణంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని అంతేకాకుండా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అన్ని కులాలు మతాలు సమానమే అన్న భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహద పడతాయని పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవాన్ని భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకుంటారని అన్నారు. అనంతరం మైనార్టీలు గవ్వ వంశీధర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ షరీఫ్ మహమ్మద్ షంషీర్ సయ్యద్ జాంగిర్ చాంద్ పాషా మహమ్మద్ తుఫాన్ మహమ్మద్ సద్దాం సయ్యద్ అఖిల్ మహమ్మద్ జాకీర్ వలస సుభాష్ చంద్ర బోస్ జాలిగం శంకర్ వేల్పుల శంకర్ మంద మల్లేశం పిడిశెట్టి రాజు గోవిందు సురేష్ గోవిందు వెంకటేశం గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన మండల అధ్యక్షులు ఎండి ఓవైజ్ గుగ్గిల కార్తీక్ రాహుల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాలువ ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చట్లు :** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగరు ప్రారంభమైన నాటి నుండి బెల్లంకుంట రైతులను సాగునీళ్ల కోసం అనేక తంటాలు పడ్డామని ఈ సంవత్సరం నీళ్లు వచ్చి మా పంటలు పండుతాయి అనుకుంటే గత రాత్రి దుండగులు కావాలని మా కాలువను మూసివేయడం పాసవిక చర్య అని వారి పైన చర్యలు తీసుకోవాలని బెల్లంకుంట రైతులుగా కోరారు. బుధవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో బెల్లం కుంట రైతులు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తుందని సాగునీటి కోసము అనేక ఇబ్బందులు పడ్డామని ఈ చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులను ఉంటామని సాగుకు నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని మా బాధను స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావుకి విన్నవించుకోగా ఆయన స్వయంకృషితో ఇరిగేషన్ అధికారుల ద్వారా కాలువ తీయించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా గత రాత్రి కావాలని కొంతమంది ఆ యొక్క కాలువ పైపులను బండరాళ్లతో మూసివేశారన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి బెల్లం కుంట నిండే విధంగా సాగునీరు వదిలి కాలువను ధ్వంసం చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి గడ్డమీద రాజేశం జంగిటి ఆనందం ఏదుల అశోక్ రెడ్డి ఏదుల శ్రీనివాసరెడ్డి కుందేళ్ళ దశరథం జంగిటి శ్రీనివాస్ గోపాల్ గోపయ్య శేఖర్ ఇట్టబోయిన బాల పోసి ఇట్టబోయిన కనకయ్య ఉపరబోయిన శంకర్ రాజు వికాస్ జంగిటి శ్రీశైలం, రాజు తదితరులు ఉన్నారు.

## నవోదయ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థి



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో జనవరిలో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి సాలేంద్ర ప్రీతమ్ యాదవ్ 6వ తరగతి కి ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగిందని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు సత్కరించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించారని విద్యార్థి మరింతగా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి , బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ఐనవోలు, తెలంగాణ ముచ్చట్లు :**



మండలంలోని పంతిని గ్రామ మాజీ ఎంపిటిసి బోయినపల్లి సోమేశ్వర రావు పదవరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ – వరద రాజెశ్వర్రావు హజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్య క్షులు మడూరి మల్లేశం కాంగ్రెస్ నాయకులు ఎల్ల కుమార్, చిర్ర శ్రీనివాసు, పూర్ణచందర్రావు, స్వామి, శ్రీధర్, ఎం.చిన్ని, రమేష్ రాజు, శ్రీనివాసు, పాల్గొన్నారు.

# ఎవరికి ఎర్త్... ఎవరికి బెర్త్..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తవుతుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ గురించి కొంతకాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో ఎప్పుడెప్పుడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఉగాది సందర్భంగా ఈ విస్తరణ జరిగే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నేతలు హాజరైన ఈ భేటీలో మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరిగాయి. పార్టీ అధిష్ఠానం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు మంత్రి పదవు లు ఖాళీగా ఉన్నాయి. వీటిని ఎవరికి కట్టబెట్టాలనే దానిపైనా అధిష్ఠానం ఓ అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది.కొత్త మంత్రివర్గంలో రెండు బీసీ, ఒక రెడ్డి, ఒక ముస్లిం, ఒక ఎస్సీ సామాజిక వర్గాలకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీ కోటాలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తుండగా, ఎస్సీ కోటాలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి పేరు ప్రముఖంగా ఉంది. రెడ్డి కోటాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మధ్య పోటీ నెల కొంది. మైనారిటీ కోటాలో ఎమ్మెల్సీ మీర్ అమీర్ అలీఖాన్‌కు అవకాశం ఉండగా, ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విజయ శాంతి పేరు కూడా చర్చలో ఉంది. అయితే, ప్రస్తుత మంత్రివర్గంలోని ఇద్దరు మంత్రు లను తొలగించే అవకాశం ఉందని సోషల్ మీడియాలో ఊహాగానాలు సాగుతున్నాయి. మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావును తప్పించే సూచనలు కనిపిస్తున్నాయి. వరుస వివాదాల్లో చిక్కుకున్న కొండా సురేఖ పదవి కోల్పోతారనే చర్చ పార్టీ వర్గాల్లోనూ జరుగుతోంది. కొత్త మంత్రివర్గ జాబితా మరో రెండు రోజుల్లో బయటపడే అవకాశం ఉంది.

ఈ విస్తరణతో రేవంత్ రెడ్డి టీమ్‌లో కొత్త ఊపు వస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ఆశిస్తున్నాయి. నలుగురికి అవకాశం తెలంగాణలో కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. ఈమేరకు కాంగ్రెస్ అధిష్టానం ప్రత్యేక చొరవచూపుతోంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ అగ్రనేతలైన రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, మీనాక్షి నటరాజన్, కేసీ వేణుగోపాల్‌లతో సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశంలో క్యాబినెట్‌లో నలుగురు కొత్త మంత్రులను చేర్చేం దుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఈ నిర్ణయం ఉందని తెలుస్తోంది.కొత్తగా మంత్రులు గా చేరనున్న వారిలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్, కోమట ిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జి. వివేక్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈ నలుగురూ విభిన్న సామాజిక వర్గాల నుంచి వచ్చినవారు

కావడం గమనార్హం. వాకిటి శ్రీహరి ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ బీసీలకు ప్రాధాన్యతనిచ్చే కాంగ్రెస్ విధానాన్ని ప్రతిబింబిస్తారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రోడ్లు?భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోదరుడిగా, పార్టీలో సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. జి. వివేక్, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతగా, పార్టీకి కొత్త ఊపు తెచ్చే అవకాశం ఉంది. సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ ప్రాంతీయ సమతుల్యతను సాధించేందుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం తెలంగాణ క్యాబినెట్‌లో 12 మంది మంత్రులు ఉండగా, గరిష్టంగా 18 మంది వరకు ఉండే అవకాశం ఉంది. ఈ విస్తరణతో ఆరు ఖాళీల్లో నాలుగు భర్తీ కానున్నాయి. ఈ చర్చల్లో ప్రాంతీయ, సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, గత ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా అడుగులు పడుతు న్నాయి. ఈ విస్తరణతో పార్టీలో అసంతృప్తిని తగ్గిం చి, ప్రభుత్వ పనితీరును మరింత బలోపేతం చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఒరవడిని సృష్టించనుంది. కొత్త మంత్రుల ఎంపికతో ప్రభుత్వంలో సమతుల్యత, సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించనున్నాయి.

## ఇసుక బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట,తెలంగాణముచ్చట్లు:** వర్ధన్నపేట నియోజకవర్గంలో యువతకు చాలా కుటుంబాలకు ఉపాధిగా ఉన్న ఇసుక రవాణా ప్రభుత్వం నిలిపివేయడం వల్ల చాలా కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని వారికి ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తూ ఇసుక ట్రాక్టర్లను నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తూ ఉండడం వల్ల ఇదే ప్రధాన ఉపాధిగా భావించి చాలామంది ఆ తరువాత ట్రాక్టర్లను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి తమ ఉపాధిని కొనసాగిస్తూ ఉండేవారు ఇప్పుడు ఇసుక రవాణా ఆపివేయడం వల్ల వారు ఉపాధి కోల్పోయి వారితో పాటు వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడడం ఫైనాన్స్‌లు కట్టలేక వారాంతపు చిట్టీలు కట్టలేక గిరి గిరి వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బులు కట్టలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గత రెండు రోజుల క్రితం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితులు బాగోలేక కుటుంబాన్ని నడపలేక ఆత్మహత్య చేసుకున్నాడని ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కోల్పోయిన ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి కల్పించే విధంగా ఆలోచన చేయాలని రాజీవ్ యువశక్తి పథకం కింద వీరందరికీ రుణాలు మంజూరు చేసి వారి పరిస్థితికి తగ్గట్టు వ్యాపారం లేదా వేరే పని చేసుకునేటట్టు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. లేదంటే వారి తరపున భారతీయ జనతా పార్టీ ముందుండి ప్రభుత్వంపై పోరాడి వారికి కావలసిన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఎల్లవేళలా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎన్నోసార్లు ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు జిల్లాకు చెందిన మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వారి బాధలను చెప్పుకున్న వారి పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వాన్ని ఆ విధంగా ఒప్పించే ప్రయత్నం చేయడం లేదని డ్రైవర్లు ఉపాధి కోల్పోయిన కార్మికులు నిరాశలో ఉన్నారని వారికి సరియైన హామీ ప్రభుత్వం నుంచి రాకుంటే భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు.

## లూయిస్ అంధుల పాఠశాలలో అన్నదానం



**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు:** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో శివనగర్, వరంగల్ జిల్లాకు చెందిన వడ్నాల శృతి – సంతోష్ దంపతుల కుమారుడు వడ్నాల ధ్రువన్ పుట్టిన రోజు సందర్భంగా వడ్నాల శృతి – సంతోష్ దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 391వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్నాల శృతి – సంతోష్, వంగర ప్రియాంక – రాజు, వర్షిత్, అక్షర, ప్రసాద్, నాగరాణి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య రంగాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారు



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** గత పది సంవత్సరాల పరిపాలనలో బీఆర్ఎస్ పార్టీ అన్ని రకాల వ్యవస్థలను సర్వనాశనం చేసిందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని, ఫలితంగా వైద్యఆరోగ్యాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సంస్కరణ దిశగా ముందుకు సాగుతుందని, ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మనుగూరు ఏరియా ఆసుపత్రిలో గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, స్పందించిన రేవంత్ రెడ్డి తక్షణమే ఏడుగురు వైద్య సిబ్బందిని మనుగూరు ఆసుపత్రికి నియమించడం సంతోష కరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలందరూ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఆస్పత్రిలో వైద్యుల నియామకం కోసం అపర భగీరథుల్లా కృషిచేసిన పాయం వెంకటేశ్వర్లుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ భషీరుద్దీన్, మదర్ సాహెబ్, బోడ లక్ష్మణరావు, గొగ్గల గేదరాజు, పాయం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీని విజయవంతం చేయాలి



**భూపాలపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** బీసీ రిజర్వేషన్ల అమలు కోసం చేస్తున్న పోరాటం గల్లీలో ముగిసింది..ఇక ఢిల్లీలో చేపడుతున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో ఏప్రిల్ 2న చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమం సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలిపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ల చట్టం కోసం గల్లీలో పోరాటం ముగిసిందని, ఇక ఢిల్లీలో పోరాటం చేయబోతున్నామన్నారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి: కాంగ్రెస్



**పరకాల, తెలంగాణ ముచ్చట్లు :** బిజెపి దుర్మార్గపు పాలన నుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ, టీపీసీసీ కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీం,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం పరకాల క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల సమాజంలో మతోన్మాద శక్తులు భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తు, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నా యన్నారు. శాంతి అహింసలను బోధించిన మహాత్ముని స్ఫూర్తితో, అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను కించపరిచే విధంగా పార్లమెంట్ లో మాట్లాడడం బాధాకరమని భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రతో దేశాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ముందు చూపుతో ప్రజలకు సూచించారన్నారు. పాదయాత్ర జరిగే క్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణంలో వాడవాడల పాదయాత్రతో ప్రజల్లోకి పోయి భారత రాజ్యాంగాన్ని కాపాడాలని బిజెపి నిరంకుశ పాలన ఎండ కట్టడానికి బిజెపి పార్టీ దుర్మార్గపు చర్యలను ప్రజలకు వివరించామన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజలకు బిజెపి నిరంకుశ పాలనలో ప్రజలకు జరిగే అన్యాయంపై ప్రజలతోనే చర్చించి ప్రజలను చైతన్య పరిచేందుకు పాదయాత్ర దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,సమన్వయకమిటి సభ్యులు సోదా రామకృష్ణ ,చిన్నల గౌనాద్,మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి, బుర్ర రాజమౌళి, ఎండి రంజాన్ అలీ,పోరండ్ల వేణుగోపాల్,పసుల రమేష్,పోరండ్ల సంతోష్,మార్క రఘుపతి,మడికొండ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని,పబ్బ శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి,ఒంటెరు శ్రవణ్,నల్లెళ్ల అనిల్ , మంద బొమ్మ కంటి చంద్రమౌళి నాగరాజు దార్న వేణుగోపాల్, దుప్పటి సాంబశివుడు ఆలేటి రాజు,పాల్గొన్నారు.

## రోడ్డుపై వ్యాపారాలు చేస్తున్న వారిపై చర్య తీసుకోవాలి



**పరకాల తెలంగాణ ముచ్చట్లు :** నడిరోడ్డుపై మల్టీ వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జ్యూస్ పాయింట్, మల్టీ వ్యాపారం కొనసాగిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. హుజరాబాద్ కు వెళ్లే ప్రధాన రహదారిపై ఆనుకొని ఉన్న జ్యూస్ పాయింట్ యజమాని పలు మల్టీ వ్యాపారం నిర్వహిస్తుండడంతో ఆ దారిలో ప్రయాణించే వాహనదారులకు ఇతర షాపు యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై రేకుల షెడ్డు నిర్మించుకొని జ్యూస్ పాయింట్ పెట్టి రోడ్డును ఆక్రమించి మరొకరికి టిఫిన్ సెంటర్ కోసం అద్దెకు ఇచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. 30 ఏళ్లుగా ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న ఆటో కార్మికులను పలు రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ ఇదేంటని అడిగితే దిక్కున చోట చెప్పుకోమని గొడవకు దిగు తున్నాడని అన్నారు. అక్రమంగా రోడ్డును ఆక్రమించి జ్యూస్ పాయింట్ పెట్టి వేధిస్తున్న సదరు యజమానిపై ఆటో కార్మికులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా నడిరోడ్డుపై దర్జాగా మల్టీ వ్యాపారం కొనసాగిస్తున్న యజమాని అల్లావుద్దీన్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని జ్యూస్ పాయింట్ ను తొలగించాలని కోరారు.

## ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి: మెపా




**ములుగు, తెలంగాణ ముచ్చట్లు :** ములుగు జిల్లా కేంద్రంలోని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల నాగరాజు ముదిరాజ్ అధ్వర్యంలో ఉగాది పర్వదిన నూతన సంవత్సరం సందర్భంగా మెపా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మెపా ములుగు జిల్లా అధ్యక్ష , గౌరవ అధ్యక్షులు అచ్చునూరి కిషన్ ముదిరాజ్, బండి రాజు ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ మహానీయులను ఆదర్శంగా తీసుకొని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశాన్ని పరిష్కరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రం లో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న ముదిరాజ్ రాష్ట్ర నాయకులు పార్టీ సిద్ధాంతాల కంటే, జాతి సిద్ధాంతం, జాతి రిజర్వేషన్, రాజ్యాధికారం కోసం ఏకతాటిపైకి రావాలని, పార్టీలు వేరైనా ముదిరాజ్‌ల జెండా, ఎజెండా ఒకటే కావాలని పిలుపునిచ్చారు. జాతి బిడ్డల శ్రేయస్సు'యే మెపా ధ్యేయమని, విద్యా, ఉద్యోగ, సాధికారత కోసం మెపా ఎల్లవేళలా కృషి చేస్తుందని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఐక్యంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి సింగరాపు రామకృష్ణ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహా సభ జిల్లా అధ్యక్షుడు ఏర్ల వెంకన్న ముదిరాజ్, మెపా ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు భూమ నరేష్ ముదిరాజ్, వెంకటాపూర్ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ముదిరాజ్, అబ్బాపూర్ మాజీ సర్పంచ్ గండి కుమార్ ముదిరాజ్, ఇంచర్ల మాజీ సర్పంచ్ మోర రాజయ్య ముదిరాజ్, జొజ్జ సిద్దార్థ ముదిరాజ్, కుక్కల కౌశిక్ ముదిరాజ్, నూనె అశోక్ ముదిరాజ్, పల్లెబోయిన రఘు ముదిరాజ్, వెంగళ గణేష్ ముదిరాజ్, బుస్స కుమార్ ముదిరాజ్, వెంగళ రాజు కుమార్ ముదిరాజ్, సాధినేని శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్నుపై 90 శాతం రాయితీ

### ఫలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రయత్నం

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కూడా ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇవ్వాలని శాసన సభలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లేవనెత్తిన అంశంపై ప్రభుత్వం స్పందించింది. వన్ టైం సెటిల్ మెంట్ ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90% రాయితీ ఇస్తు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వరంగల్ నగర ప్రజలు ఎం.ఎల్.ఏ. నాయిని రాజేందర్ రెడ్డికి మరియు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ వన్ టైం సెటిల్మెంట్ కేవలం గ్రేటర్ హైదరాబాద్‌కు మాత్రమే అందుబాటులో ఉండేది. నాయిని అసెంబ్లీ లో ప్రస్తావించిన తర్వాత సమర్థించిన అందరు శాసన సభ్యులు ఈ అంశంపై సానుకూలంగా స్పందించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఆస్తిపై 90 % శాతం బకాయి వడ్డీని మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారి చేసింది.

# పర్యావరణ సమతుల్యతను పెంపొందించాలి




**హన్మకొండ, మార్చి 26(న్యూస్ 10):** హనుమకొండలోని పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో "ఇంటర్ డిసిప్లినరీ మెటీరియల్స్ సైన్స్ ఫర్ సస్టేనబుల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్మెంట్ (ఎన్‌సిఐఎంఎస్ ఎస్ఈఈ -2025)" అనే అంశంపై రెండు రోజుల నేషనల్ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సదస్సులో ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచంలో సుస్థిరాభివృద్ది సాధించుటకు వివిధ రకాల శక్తి వనరులను సంరక్షించుకోవడానికి, మరియు పర్యావరణ సమతు ల్యతను పెంపొందించాలని,దాని కోసం మెటీరియల్ సైన్స్ దోహద పడుతుందని అన్నారు. నూతన ఆవిష్కరణలు సృజనాత్మక ఆలోచనావిదానాలతో సుస్తిరాభివృద్ధిలో భాగం కావాలని,వివిధ రకాల నైపుణ్యాలను వినియోగించుకొని లెర్న్ ఇట్ బై డూ ఇట్ అనే భౌతిక శాస్త్ర భావన ద్వార అవకాశాలను అందిపుచ్చుకొని విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ కళాశాలను సందర్శించి కళాశాల గురించి ప్రస్తావి స్తూనాక్ ఏ ప్లస్ ప్లస్ లేదా ఎక్సలెన్స్ గ్రేడ్ రావడానికి కావలసిన అన్నిరకాల వసతుల కల్పన, ముఖ్యంగా కళాశాల అదనపు తరగతి గదులు, కళాశాలకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాల ఏర్పాటు,కళాశాలలో బొటానికల్ గార్డెన్ నిర్మాణం , విద్యార్థులకు వైద్య వసతి,సోలార్ ఎనర్జీ కల్పన, మంచినీటి సౌకర్యం,ఇంకుడు గుంతల ఏర్పాటు, అడ్వాన్స్ కంప్యూటర్ లాబ్ ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తామనీ అట్లాగే కళాశాల వసతి గృహంపై అద నపు అంతస్తు నిర్మాణం కోసం సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వంతో మాట్లాడి సహాయం చేస్తామని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెటీరియల్ సైన్స్‌లో నూతన ఆవిష్కరణల ద్వార వివిధ శక్తి వనరులను, పర్యావరణమును పరి రక్షించుకోవాలని అన్నారు. వరంగల్ ఎన్ఐటీ ఫిజిక్స్ ప్రొఫెసర్ డి.హరినాథ్ కీలకోపన్యాసం చేస్తూ మెటీరియల్ సైన్స్‌ను వినియో గించుకొని వివిధ రకాల ప్రాణుల ఆకారాల మాదిరితో బుల్లెట్ ట్రెయిన్,అత్యాధునిక వాహనాలను తయారు చేయడం జరిగిందన్నారు. సదస్సు కన్వీనర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.అరుణ జాతీయ కాన్ఫరెన్స్ యొక్క ప్రాధాన్యతను తెలియస్తూ పర్యా వరణ స్పృహ సుస్తిరాభివృద్దిలో నూతన సాంకేతికతలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఉపయోగ పడుతున్నాయని అన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన వరంగల్ ఎన్‌వైకె డిప్యూటీ డైరెక్టర్ సిహెచ్ అన్వేష్ మాట్లాడుతూ వివిధ రకాల స్కిల్స్ పెంపొందించుకో వడం ద్వారా విద్యార్థులు శాస్త్ర విజ్ఞాన రంగంలో అగ్రగామిగా నిలవాలనీ, ఎలాన్ మస్క్ లాంటి ప్రపంచ దిగ్గజాల ఆలోచనా ధోరణిని అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అతిథులు ఫిజిక్స్ జాతీయ సదస్సు నిర్వాహకులను అభినందించారు. ఈ సదస్సులో 120 మంది రాసిన పరిశోధక పత్ర వ్యాసాలను ఐఎస్‌బిఎన్‌తో సావనే ర్‌ను కలెక్టర్ అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనం తరం అతిథులను పుష్పగుచ్ఛం, శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సన్మా నించారు. వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉపన్యాసకులు, పరిశోధకులు, ఔత్సాహికులు టెక్నికల్ సేషన్‌లో తమ పరిశోధన పత్రాలను సమర్పించారు. ప్రత్యేకమైన ప్రదర్శన అందరినీ అలరించింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, కో కన్వీ నర్ ఈ. కవిత,ఐ క్యూఏసీ కోఆర్డినేటర్ సురేష్ బాబు, అకడమిక్ కో ఆర్డినేటర్ ఎం.అరుణ, హెప్సిబా, ప్రవీణ్ కుమార్ ,పద్మ,సుజాత, మధు, సారంగపాణి, రత్నమాల, సునీత, శ్రీలత, ఉదయశ్రీ, ప్రశాంతి, లక్ష్మీకాంతం, యుగంధర్, రాజు, రమేశ్ కుమార్ ,రాజిరెడ్డి, రాజేశ్వరి, మమత, బాలరాజు, లకన్ సింగ్, సుభాషిణి, సుమలత, సమత, సురేష్, రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# ముస్లింలతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు



**స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు :**
ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతికలుగా నిలుస్తాయని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్‌లోని ఈఆర్ఎల్ గార్డెన్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్‌తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ఈ నెల రోజులు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతి ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. ముస్లింలు ఆర్థికంగా, రాజకీయంగా, సామజికంగా, విద్యా పరంగా వెనుకబడి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించేందుకు మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసి నాణ్యమైన భోజన వసతులతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీ వెల్ఫేర్ కు 4వేల కోట్లు కటాయించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పేరుతొ రాష్ట్రంలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి 6వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని నిరుపేద ముస్లింలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత సామరస్యానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ డి.ఎస్.వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఏసీపీ భీమ్ శర్మ, పోలీస్ అధికారులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఇఫ్తార్ నిర్వాహకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రైతాంగాన్ని రక్షించే విధంగా చట్టాల రూపొందించాలి



**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు:** పాలకుల వినాశకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతున్నారని అఖిలభారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి కనీస మద్దతు ధర చట్టాన్ని సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈరోజు అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా రైతాంగ అమరులకు నివాళి అర్పించారు. అనంతరం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయరంగాన్ని రైతులను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందిస్తూ కార్పోరేట్ పెట్టుబడుదారు శక్తులకు ఊడిగం చేస్తున్నదని ఈ క్రమంలో పంటల ఉత్పత్తి ఖర్చులను పెంచి మార్కెట్ వ్యవస్థను పూర్తిగా వ్యాపారులకు మధ్య దళారులకు వదిలివేసిందని ప్రభుత్వ జోక్యం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాటవేయడం సరికాదన్నారు. రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని రుణమాఫీ చేస్తామని సమగ్ర పంటల బీమా రైతు బీమా వర్తింప చేస్తామని చెప్పి ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. పైగా ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో రైతులు శాంతియుతంగా తమ హక్కుల కోసం పోరాడుతుంటే నిర్బంధం ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని రక్షించే విధంగా చట్టాల రూపొందించి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేసుకోవారు. ఈ క్రమంలో ఏప్రిల్ 7, 8 తేదీలలో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్లో జరుగుతున్నాయని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో వేలాదికరాల్లో రైతులు పంటలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోవడం సరైన చర్య కాదని ఇప్పటికైనా తక్షణమే కనీసం ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించి రైతు నాదుకోవాలని డిమాండ్ చేశారు. అట్లాగే ఎస్కేఎం ఆధ్వర్యంలో ఈనెల 28న రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రైతాంగానికి చైతన్య పరిచేందుకు కార్యకర్తలు శక్తివంతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనే కుమారస్వామి రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య జి ప్రభాకర్ రెడ్డి ఏం మానయ్య కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ కుర్ర రవీందర్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in